


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 27-03-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 170 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## మార్చి 31 వరకే సమయం..

- పాన్‌కార్డును ఆధార్‌తో అనుసంధానం
- లేకుంటే ఐటీ రిటర్న్‌లు సాధ్యంకాదు
- ఆదాయపు పన్నుశాఖ అధికారులు




ముంబయి: పాన్ కార్డ్ సంఖ్యను ఆధార్ కార్డ్‌తో అనుసంధానించుకోవడానికి ఆదివారం వరకు మాత్రమే సమయం ఉంది. అనుసంధానం కాని వారి ఐటీ రిటర్నులు ఫైల్ చేయడం సాధ్యంకాదని ఆదాయపు పన్నుశాఖ అధికారులు వెల్లడించారు. అంతేకాదు వారి పాన్‌కార్డు కూడా రద్దయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఐటీ డిపార్ట్‌మెంట్ తరువాయి 2లో..

## మోదీ గెలుపు ఖాయం

### భాజపాలో చేరిన జయప్రద



దిల్లీ: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ చేరికలు, వలసలు జోరందుకుంటున్నాయి. తాజాగా ప్రముఖ నటి, మాజీ ఎంపీ జయప్రద భారతీయ జనతా పార్టీలో చేరారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె భాజపా కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా జయప్రద మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నేతృత్వంలో పనిచేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆమెను యూపీలోని తరువాయి 2లో..



# పదవి ఆశించలేదు

- టీడీపీకి ఓటమి తప్పదు
- జగన్ సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తి
- తెలంగాణ ప్రభుత్వం ఎవరి మీదా దాడులు చేయలేదు
- అందుకే వైకాపాలో చేరా: మోహన్‌బాబు

హైదరాబాద్: ఏ పదవీ ఆశించి తాను వైకాపాలో చేరడం లేదని నటుడు మంచు మోహన్ బాబు స్పష్టం చేశారు. జగన్ ముఖ్యమంత్రి అయితే ఏపీ ప్రజలకి మంచి జరుగుతుంది అని మాత్రమే పార్టీలో చేరాను అని చెప్పారు. వైకాపాలో చేరిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నిజంగా పదవులపై మోహం ఉండుంటే 15 ఏళ్ల క్రితం రాజ్యసభ సభ్యుడిగా ఉన్నప్పుడే ఏదో ఒక పదవిలో ఉండేవాడినని అన్నారు.

ఫీజు రీయిబర్స్‌మెంట్ విషయంలో చంద్రబాబుతో ఎన్నో సార్లు మాట్లాడాను. ఇప్పటివరకూ మా విద్యాసంస్థకు రూ.19 కోట్ల బకాయిలు రావాలి. ఫీజు రీఎంబర్స్‌మెంట్ అనుకున్న సమయానికి ఇవ్వాలి. ముఖ్యమంత్రి అయ్యాక చంద్రబాబు మూడు నెలలకోసారి ఇస్తానన్నారు. కానీ సక్రమంగా ఇవ్వలేకపోయారు. దీని ప్రభావం వల్ల కొన్ని కాలేజీల్లో జీతాలివ్వలేకపోవచ్చు. కానీ నేను మాత్రం సొంత ఆస్తులు తాకట్టు పెట్టి మరీ జీతాలిచ్చాను. నా ఫిక్స్‌డ్ డిపాజిట్లను కూడా కదిలించాను. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వనప్పుడు మీరు సహకరించాలని తల్లిదండ్రులను పిలిచి చెప్పాను. మాకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఏ బాకీ లేదు. సక్రమంగానే ఉప్పల్‌లో తరువాయి 2లో..

### కుట్ర రాజకీయాలు చేస్తే

# అడ్రస్ గల్లంతుచేస్తా

- రాష్ట్రాభివృద్ధికి రాత్రింబవళ్లూ కష్టపడుతున్నా
- ప్రత్యేక హోదా సాధనకు అన్ని పార్టీలూ మనతోనే
- ఒక్క భాజపా తప్ప...
- కడప రోడ్ షోలో చంద్రబాబు



కడప: కుట్ర రాజకీయాల కోసం మన జీవితాలతో ఆడుకుంటే అడ్రస్ గల్లంతు చేస్తామని ప్రత్యర్థులకు అర్థమయ్యేలా చెప్పాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చేందుకు జాతీయ స్థాయిలో అన్ని పార్టీలు మనకు సహకరిస్తున్నాయని అన్నారు. ఒక్క భాజపా మాత్రమే వ్యతిరేకంగా ఉందని వెల్లడించారు. కడపలో నిర్వహించిన ఎన్నికల రోడ్ షోలో చంద్రబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి రాత్రింబవళ్లు కష్టపడుతున్నా. ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేస్తున్నాం. త్వరలో వృద్ధాప్య పింఛను రూ.2 వేల నుంచి రూ.3 వేలకు పెంచుతాం. దుల్హన్ పథకం కింద రూ.లక్ష ఇస్తానని హామీ ఇస్తున్నా. మైనారిటీల కోసం హజ్ హౌస్‌లను నిర్మిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజమ్‌లకు రూ.5 వేలు జీతం రూపంలో ఇస్తాం.

రాష్ట్రానికి నమ్మకద్రోహం చేసిన మోదీకి బుద్ధి చెప్పాలి. మోదీ, కేసీఆర్, జగన్ కలిసి నాటకాలాడుతున్నారు. కడపలో ఎప్పటినుంచో సామాన్య కార్యకర్తగా పని చేస్తున్న అమీర్ బాబుకు టికెట్టిచ్చాం. ఆదినారాయణ రెడ్డి మంత్రిగా ఉన్నా పార్టీ విజ్ఞప్తి మేరకు ఎంపీగా వెళ్లేందుకు సిద్ధమయ్యారు. తరువాయి 2లో..

### ఏపీలో యువత

# మార్పుకోరుకుంటోంది

- రాజకీయాల్లోకి 'జనసేన' అవసరం
- కోవూరు రోడ్‌షోలో పవన్ కల్యాణ్



కోవూరు: రాష్ట్రంలో యువత మార్పు కోరుకుంటోందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం ఆయన నెల్లూరు జిల్లా కోవూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచార రోడ్‌షోలో మాట్లాడారు. కుటుంబాల మధ్య రాజకీయాలు నలిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తాను నెల్లూరులోనూ నివశించానని.. కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో పెరిగానని, ఇక్కడి రాజకీయాలు మార్చాలనుకుంటున్నట్టు చెప్పారు. అందుకు ప్రజల ఆశీస్సులు కావాలని అన్నారు. తరువాయి 2లో..

### ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా

## రఘువర్మ గెలుపు



విశాఖపట్నం: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు పూర్తయింది. ఈ ఎన్నికల్లో ఏపీటీఎఫ్ (257) సంఘం, యూటీఎఫ్, పలు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపరిచిన అభ్యర్థి పాకలపాటి రఘువర్మ విజయం సాధించారు. ఈ నెల 22న జరిగిన ఎన్నికల్లో పోలైన ఓట్లను తొలి దశలో 9 రౌండ్లలో లెక్కించగా ద్వితీయ ప్రాధాన్యత ఓటుతో తన సమీప ప్రత్యర్థి, పీఆర్టీయూ తరపున పోటీ చేసిన సిట్టింగ్



## లైమా-19లో పాల్గొనేందుకు మలేషియా చేరుకున్న ఐఎన్ఎస్ కద్మత్

వార్త 8వ పేజీలో..




### తెదేపా అభ్యర్థులను కేటీఆర్ బెదిరిస్తున్నారు

ఆంధ్రుల ఆత్మగౌరవం దెబ్బతీస్తున్నారు

టీడీపీ అభ్యర్థి లోకేశ్



హరిపురం (శ్రీకాకుళం): తెదేపా అభ్యర్థులకు కేటీఆర్ ఫోన్ చేసి బెదిరిస్తున్నారని.. నామినేషన్ ఉపసంహరించుకోకపోతే భూములు లాక్కుంటామని హెచ్చరిస్తున్నారని మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. బలహీన ముఖ్యమంత్రి ఏపీలో అధికారంలో ఉంటే పోలవరం ప్రాజెక్టు



# 72వ వార్డు లండగరువు, ఏఎంజీ కాలనీలో టీడీపీ ముమ్మర ప్రచారం



సింహాచలం : 72వ వార్డు సింహాచలం లో గల లండగరువు మరియు ఏఎంజీ కాలనీలో టీడీపీ నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు.

ముందుగా భైరవవాక లోని భైరవస్వామిని దర్శించుకొని టీడీపీ విజయాన్ని కోరుతూ పూజలుచేసి ప్రచారం మొదలుపెట్టారు.ఈ సంధర్భంగా ప్రతీఇంటికి వెళ్లి చంద్రన్న పథకాలను మరియు చేపట్టిన సంక్షేమపథకాలను వివరిస్తూ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థిని సబ్బంహరి గారిని మరియు ఎంపీ అభ్యర్థి ఎంవీఎస్ భరత్ ను భారీ మెజారిటీతో గెలిపించి రాష్ట్రంలో చంద్రబాబును మళ్ళీ గెలిపించుకోవాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్, 72 వ వార్డు అధ్యక్షుడు పిసిని వరహ నరసింహం టీడీపీ జిల్లా స్పోక్స్ పర్సన్ సతివాడ శంకర్‌రావు, కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కర్రి అప్పలస్వామి టీడీపీ సీనియర్ నాయకులు గుసిడి శంకరరావు, నరవల అప్పారావు, లంక సత్తిబాబు, పంచదార్ల శ్రీనివాసరావు, రౌతురాంబాబు, గుసిడి బాబు ఇతర టీడీపీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న ఎలక్షన్ అబ్సర్వర్స్



ఏఎస్ మరియు అనకాపల్లి పార్లమెంట్ జనరల్ అబ్సర్వర్ అతుల్ కుమార్ తివారి ఐ ఏ ఎస్ మొదలగు ఎలక్షన్ అబ్బ ర్వర్స్ మంగళవారం దర్శించు కున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా .బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంత రాలయంలో అర్చకస్వాములు వీరి గోత్ర నామములతో ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్న వీరికి ఆలయ వైదికులు వేద ఆశీర్వచనం పలుకగా ఆలయఅధికారులు వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాద ములు అందజేశారు.

సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారిని కేంద్ర ఎలక్షన్ అబ్సర్వర్స్ పంచా యతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ డా ;కె ఎస్ జవహర్ రెడ్డి ఐఏఎస్ మరియు విశాఖ పార్లమెంట్ జనరల్ అబ్సర్వర్ బినోద్ కుమార్ ఐ

# ముమ్మిడివరం ఎన్నికలలో 16మంది అభ్యర్ధులు 27 సీట్లు దాఖలు

తాళ్లరేవు, ముమ్మిడివరం : ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో 16మంది అభ్యర్ధులు 27 సీట్లు నామినేషన్లు దాఖలు చేశారు. అధికార టీడీపీ అభ్యర్ధి దాట్ల సుబ్బ రాజు, పొన్నాడ వెంకట సురేష్‌కుమార్, జనసేన పార్టీ అభ్యర్ధిగా పితాని బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిగా మీపురి శ్రీనివాస్ కిరణ్, బీజేపీ పార్టీ అభ్యర్ధిగా కర్రి చిట్టిబాబు, నామినేషన్లు దాఖలు చేశారు.

దాట్ల సుబ్బరాజు తరపున 2 నామినేషన్ సీట్లు వైఎస్ఆర్ అభ్యర్ధి పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ సతీమణి నీరజ, జనసేన అభ్యర్ధి పితాని బాలకృష్ణ భార్య సరస్వతి, మరో సిట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.శేషరెడ్డికి అందజేశారు. అలాగే గంగిరెడ్డి త్రినాధరావు, ఆర్‌పిఐ తరపున విజయ చక్రవర్తి, ప్రజాబంధు పార్టీ నుంచి కాంద్రేగుల మణికంఠ స్వామి, జనజాగృతి పార్టీ తరపున చెల్లుబోయిన రమేష్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ఆదిమూలం వెంక టేశ్వరరావు, స్వతంత్ర్య అభ్యర్థులుగా రాయుడు శ్రీరామచంద్రమూర్తి, రవికుమార్, బీర రాజా కుమార్‌లు నామినేషన్లు దాఖలు చేశారు.

ఈనెల 28వతేదీ వరకు ఉపసంహరణ, గడువు ఉండడంతో బరిలో ఎంతమంది వుండేది వేచి చూడాల్సిందే.

# వేల్పుల వీధిలో పీలా ప్రచారం



అనకాపల్లి : వేల్పుల వీధి ఆరు ఏడు వార్డులో తెలుగు దేశం అభ్యర్థి పీలా గోవింద సత్యనారాయణ మంగళవారం ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని ఉదయం 7 గంటల నుండి ప్రారంభించారు.

ఈ కార్య క్రమంలో వెల్పులవీధికి సంబం ధించిన పెద్దలు పార్టీ నాయ కులు ఆరు ఏడు వార్డుల కార్యకర్తలు మహిళా సంఘ సభ్యులు ప్రజలు స్వయంగా వచ్చి హారతులు పట్టి స్వాగతం పలుకుతున్నారు తెలుగుదేశం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలు ప్రజలు ముందుకి తీసుకు వెళ్తున్నారు పెన్షన్ మూడు వేల రూపాయలకు ఇస్తామని ప్రతి మహిళకు సంవత్సరానికి 10,000 రూపాయల చొప్పున 300 గజాల గృహ నిర్మాణాలు రుణమాఫీ చేస్తామని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేపట్టారు.

## భీమిలి నియోజకవర్గం నుంచి పదకొండు మంది అభ్యర్థులు పోటీ



భీమునిపట్నం : భీమిలి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం పన్నెండు మంది నామినేషన్స్ దాఖలు చేయగా, నామినేషన్స్ పరిశీలించిన అనంతరము...

వదకొండు మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాలా త్రిపుర సుందరి తెలియజేశారు. మంగళవారం ఆమె ఆధ్వర్యంలో నామినేషన్ల పరిశీలన పూర్తయింది.

### స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి : సిఐ విజయ్‌నాథ్

యలమంచిలి : ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రచారం చేస్తు యలమంచిలి పోలీస్, సీఆర్‌పీఎఫ్ మంగళవారం కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ విజయ్‌నాథ్ మరియు డిఎస్‌పి రాజందప్రసాద్ మాట్లాడుతూ ఓటర్లును బెదిరించినా, డబ్బు, మద్యం వంటివి ఇచ్చి తమ వైపు తిప్పుకోవాలని ప్రయత్నిస్తే కటకటాలు పాలవుతారని హెచ్చరించారు. పూర్తి స్వేచ్ఛ స్వాతంత్రంలో ఓటర్లు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కవాత్ యలమంచిలి పాత రహదారి నుండి గంధీనగర్, రైల్వేస్టేషన్ రోడ్డు, బస్‌స్టాండ్ మీదగా యలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్ వరకు జరిగింది. యలమంచిలి సిఐ విజయ్‌నాథ్ పర్యావేక్షణలో నాలుగు మండలాల ఎస్‌ఐలు నారాయణరావు, సంతోష్ సారధ్యంలో కవాత్ జరిగింది.

# దేవరాపల్లిలో గవిరెడ్డి ఎన్నికల ప్రచారం

దేవరాపల్లి : మాడుగుల అసెంబ్లీ టిడిపి అభ్యర్థి ,మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ఎన్నికల ప్రచారం చేశారు .మండల కేంద్రం లోని మోడల్ కాలనీలో బుధవారం ఇంటింటా ప్రచారం చేసి సైకిల్ గూర్తికి ఓటు వేసి గెలిపించాలని కొరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశ పెట్టిన సంక్షేమ పతకాలు కొనసాగాలంటే మరలా ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలుపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గాలి రవికుమర్ ,వై .కరుణాకరరావు, జి.సత్యరాజ్, అల్లు అభద్ధం, గుళ్ళపల్లి అర్జన్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలోకి తెలుగు మహిళ



అనకాపల్లి : పట్టణంలో గల అంజయ్య కోలనీ 1 వార్డులో టీడీపీ మహిళా నాయకురాలు కోడూరు దేవుడమ్మ తన అనుచరులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో గుడివాడ అమర్ నాద్ శరగడం చిన అప్పలనాయుడు. గారి సమక్షంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో మందపాటి జానకీ రామరాజు. జాజుల రమేష్, ఆకుల సంతోష్, కొండూరు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్‌లో రైల్వేట్రాక్ కింద పడి ఉద్యోగి మృతి

పెదగంట్యాడ : స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్‌ఫర్నేస్ విభాగం వద్ద మంగళవారం జరిగిన ప్రమాదంలో ఓ ఉద్యోగి మృతిచెందాడు. ఈ సంఘటనకు సంబంధించి స్టీల్‌ప్లాంట్ పోలీసులు అందించిన వివరాలిలా వున్నాయి. గాజువాక ప్రాంతానికి చెందిన సిహెచ్ కృష్ణ వాటర్ మేనేజ్మెంట్ విభాగంలో జనరల్ ఫోర్ మెన్‌గా విధులు న్విహిస్తున్నారు. మంగళవారం విభాగంలో రైల్వే ట్రాక్ దాటుతుండగా బ్లాస్ట్‌ఫర్నేస్ నుంచి ఎస్ఎమ్ఎస్ వైపు హాట్‌మెటల్ తీసుకువస్తున్న రైల్వే ఇంజన్ ఢీకొట్టింది. దీంతో కృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. స్టీల్‌ప్లాంట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి, మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్‌కు మంత్రి రాజీనామా



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాజశేఖర్

గాజువాక : కాంగ్రెస్ పార్టీకి మంత్రి రాజశేఖర్ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన నడుపూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రకటన చేశారు. తాను కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఏళ్ళ తరబడి పనిచేస్తున్నా, తనకు కాకుండా వేరొకరికి విశాఖ ఎంపి, గాజువాక ఎమ్మెల్యే టిక్కెట్టు ప్రకటించడం మనోవ్యధకు గురిచేసిందన్నారు. కార్యకర్తలు, అభిమానులు కోరిక మేరకు తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని సమూలంగా నాశనం చేయడానికి కొంత మంది కంకణం కట్టుకున్నారన్నారు. దీని పర్యవశానమే నేటి టిక్కెట్లు పంపిణీ అన్నారు.

### యలమంచిలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిలుగా 15 మంది నామినేషన్ ఒక మహిళా స్వాతంత్ర్య అభ్యర్థి ప్రగడ అన్నపూర్ణ

యలమంచిలి : యలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం సాయంత్రంతో ముగిసిన నామినేషన పర్వం పూర్తి అయ్యే సరికి 15 మంది అభ్యర్థిలుగాను మొత్తం నామినీలతో 28 మంది సెట్లు అందినట్లు ఎన్నికల అధికారి జి. సూర్య నారాయణరెడ్డి తెలిపారు.వీరిలో ప్రధాన పార్టీల నుండి తెలుగుదేశం పార్టీ పంచకర్ల రమేష్‌బాబు, వైఎస్ఆర్‌సీపీ నుండి యు.వి. రమణమూర్తిరాజు (కన్నబాబు), జనసేన పార్టీ నుండి సుందరపు విజయ్‌కుమార్, బీజేపీ నండి మైలపల్లి రాజారావు, కాంగ్రెస్ పార్టీ నుండి కొండ్రపు అప్పారావు, శివసేన నుండి కొలగాని నాగేశ్వరరావు, రీపబ్లికేన్ పార్టీ నుండి లంబా శ్రీనివాసరావు, వీరు కాకుండా మరో ఎడుగురు ఇండిపెంటెంట్‌లు నామినేషన్ వేసిన వారులో ఒకే ఒక మహిళ ప్రగడ అన్నపూర్ణ కాగా మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మకుడా ఉన్నారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION VIZAG

'e' Procurement Short Tender Notice No.40/2018-19/E.E-V/ DB, Dt: 25-03-2019

| | | Short Tender (3 DAYS) |
|---|---|---|
| 1. | Number of works | : 3 Nos |
| 2. | Value of Works(ECV) | : Rs.9.73 Lakhs |
| 3. | Down Loading Starting Date | : 25-03-2019 @ 10.00 PM |
| 4. | Down Loading End Date | : 29-03-2019 @ 03.00 PM |
| 5. | Last date of submission Bid | : 29-03-2019 @ 03.30 PM |
| 6. | Date of opening Tenders | : 29-03-2019 @ 04.00 PM |

Note: For any other details required in respect of above tender notice, please contact EE-V before applying for tender schedules and visit vsp @ www.apeprocurement.gov.in

E.E.-V


మొదటి పేజీ తరువాయి

## మార్చి 31 వరకే సమయం..

పాన్‌కు ఆధార్ నెంబర్‌ను తప్పని సరి చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. సెక్షన్ 139ఏఏ(2)కింద చట్టబద్ధం చేసింది.

చాలా సులభం..

పాన్-ఆధార్‌ల అనుసంధానం అత్యంత సులభం. ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్, ఎన్ఎస్‌డీఎల్, యూటీఐఐటీఎస్ఎల్‌ల ద్వారా అనుసంధానించుకోవచ్చు. మనం ఇచ్చే వివరాల్లో ఏమైనా తేడా ఉంటే మాత్రం అనుసంధానం జరగదు.

## మోదీ గెలుపు ఖాయం

రామ్‌పూర్ నుంచి భాజపా బరిలోకి దింపే అవకాశాలు కన్పిస్తున్నాయి. రామ్‌పూర్ నుంచి జయప్రద రెండు సార్లు ఎంపీగా గెలుపొందారు. దీంతో ఆమెను రామ్‌పూర్ బరిలో దింపితే గెలుపు ఖాయమని భాజపా వర్గాలు భావిస్తున్నాయి. అదే జరిగితే వచ్చే ఎన్నికల్లో ఆమె సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి ఆజంఖాన్‌తో తలపడనున్నారు. 1994లో తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయ రంగ ప్రవేశం చేసిన జయప్రద ఆ తర్వాత సమాజ్‌వాదీ పార్టీలోకి మారారు. 2004 లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ టికెట్‌పై రామ్‌పూర్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2009 ఎన్నికల్లోనూ మళ్లీ అదే స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందారు. అయితే ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ జయప్రదను 2010లో సమాజ్‌వాదీ పార్టీ బహిష్కరించింది. గత సార్వత్రిక ఎన్నికల్లో ఆర్ఎల్‌డీ పార్టీ తరపున బిజ్‌నోర్ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు.

## కుట్ర రాజకీయాలు చేస్తే అడ్రస్ గల్లంతు చేస్తా

అర్థం చేసుకొనే వారు తెదేపా నాయకులు. వీళ్లకు వైకాపా అభ్యర్థులకు మధ్య పోలిక ఉందా? ఇంట్లో సొంత బాబాయిని చంపారు. సాక్ష్యాలను చెరిపేసేందుకు ఇక్కడ ఉండే ఎంపీనే సహకరించారు. అందుకే తెలుగు దేశం అభ్యర్థులను గెలిపించండి. అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

ఎన్ని కుట్రలు చేసినా నన్నేమీ చేయలేరు..

అర్హులైన అందరికీ పింఛన్లు ఇచ్చామని చంద్రబాబు చెప్పారు. ప్రస్తుతం ఇస్తున్న పింఛను సాయాన్ని రూ.3వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. త్వరలోనే మహిళలందరికీ స్మార్ట్‌ఫోన్లు అందజేస్తామని చెప్పారు. విదేశీ విద్య కింద ఇచ్చే సాయాన్ని రూ.25లక్షలకు పెంచుతామన్నారు. భవిష్యత్తులో చంద్రన్న పెళ్లికానుకను రూ.లక్షకు పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. యువతకు జాబు కావాలంటే మళ్లీ మళ్లీ బాబే రావాలని వ్యాఖ్యానించారు. జగన్‌కు కేసీఆర్‌ను చూస్తే భయమని.. అందుకే ఆయన కాళ్లు పట్టుకుంటారని చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇటీవల సోనియాగాంధీ తెలంగాణ వచ్చి ప్రత్యేకహోదాపై మాట్లాడితే కేసీఆర్ విమర్శించలేదా అని ప్రశ్నించారు. పోలవరంపై తెరాస నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారని.. అలాంటి వ్యక్తులతో జగన్ కుమ్మక్కై లాలూచీ రాజకీయాలు చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. ఎంతమంది కలిసి కుట్రలు చేసినా తననేమీ చేయలేరన్నారు.

మైనార్టీలకు రక్షణ ఉండాలంటే మోదీని గద్దె దించాలి..

దేశంలోని మైనార్టీల పట్ల ప్రధాని మోదీ కక్ష కట్టారని చంద్రబాబు ధ్వజమెత్తారు. వారికి రక్షణ ఉండాలంటే మోదీని గద్దె దించాలని కోరారు. జగన్ తమకు మిత్రుడంటూ కేంద్ర మంత్రి, భాజపా సీనియర్ నేత పీయూష్ గోయల్ చెప్పిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. గత ఎన్నికల్లో మైనార్టీల ఓట్లు తీసుకుని మోదీ పంచన చేరారంటూ జగన్‌ను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. ఈవిధంగా మోసం చేసిన వ్యక్తికి ఓటేస్తారా అంటూ ప్రశ్నించారు. మైనార్టీలకు అండగా ఉంటాం. ప్రస్తుతం ఇమామ్‌లకు రూ.5వేలు ఇస్తున్నాం. భవిష్యత్తులో దాన్ని రూ.10వేలు చేస్తాం. మౌజమ్‌లకు రూ.3వేలు ఇస్తున్నాం.. దాన్ని రూ.6వేలకు పెంచుతాం. ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. షాదీఖానాలతో పాటు హజ్ హౌస్ కట్టాం. ముస్లిం మైనార్టీల కోసం 25 రెసిడెన్షియల్ పాఠశాలలు కూడా ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు చెప్పారు.

## పదవి ఆశించలేదు

విద్యా సంస్థ నడుపుతున్నాం. పంచభూతాల సాక్షిగా చెప్తున్నాను. ఇవి నేను భయపడి చేస్తున్న వ్యాఖ్యలు కాదు. తెలంగాణ ప్రభుత్వం ఎవరి మీదా దాడులు చేయలేదు అని మోహన్ బాబు అన్నారు. జగన్ ఏపీలో స్వీప్ చేస్తారని, ఆయనే ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. చంద్రబాబు వందేళ్లు సంతోషంగా బతకాలని కోరుకుంటున్నానని, కానీ ఎన్నికల్లో ఓడిపోవాలని ఆశిస్తున్నానని వ్యాఖ్యానించారు.

## ఏపీలో యువత మార్పుకోరుకుంటోంది

మాట్లాడితే బీసీలు అంటూ బీసీ సభలు పెడుతున్నారని, ఎంతమంది బీసీలకు అండగా నిలబడ్డారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీలోని బీసీలను తెలంగాణలో ఓసీలుగా మార్చిన కేసీఆర్‌ను ఈ అంశంపై ఎందుకు ప్రశ్నించరని నిలదీశారు. అన్ని కులాలు, మతాలు, ప్రాంతాలకు సమన్యాయం చేసేందుకు తాను కంకణం కట్టుకున్నానన్నారు. ఏపీ రాజకీయాల్లో జనసేన ఉండటం చారిత్రక అవసరమన్నారు.

## తెదేపా అభ్యర్థులను కేటీఆర్ బెదిరిస్తున్నారు

ఆపేయొచ్చని, ముంపు మండలాలు వెనక్కి తీసుకోవచ్చని కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. శ్రీకాకుళం జిల్లా మందస మండలం హరిపురంలో లోకేశ్ రోడ్డు షో నిర్వహించారు. ఈ రోడ్డు షోలో శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. మన బందరు పోర్టును తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈ పోర్టులో తెలంగాణ వారికి ఉద్యోగాలు కల్పించాలని చూస్తున్నారు. ఇది ఆంధ్రుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం. కేసీఆర్‌తో కలిసిన జగన్‌ను వాళ్ల కార్యకర్తలు నిలదీయాల్సి ఉంది. కేసీఆర్‌తో పొత్తు పెట్టుకుంటే ఏమైందని జగన్ వ్యాఖ్యానించారు. మనం ఎలా ఊరుకుంటాం. ఈ ఎన్నికల్లో వైకాపాకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. పసుపు-కుంకుమ అందించిన వ్యక్తిని గెలిపిద్దామా? పసుపు-కుంకుమ చెరిపేసిన వ్యక్తిని గెలిపిద్దామా? చంద్రన్న పెళ్లి కానుక, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వంటి దాదాపు 120 సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టాం. 2014కు ముందు ఎండాకాలం వస్తే భయపడేవారు. కరెంటు ఎప్పుడు పోతుందో అని. ఇప్పుడు 24 గంటల విద్యుత్ అందిస్తున్నాం. ఒకవైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి.. తెదేపాకు జోడెద్దుల బండి. అని లోకేశ్ అన్నారు.

*క్రిమినల్ మైండ్ జగన్ మనకొద్దు: రామ్మోహన్ నాయుడు*

ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. నన్ను ముఖ్యమంత్రిని చేయండి.. మీ భవిష్యత్తును నేను చూసుకుంటా అని చంద్రబాబు అంటున్నారు. నాకు అవకాశమిస్తే నా భవిష్యత్తు నేను చూసుకుంటా అన్నది జగన్ ధోరణి. తెదేపా గెలవాల్సిన అవసరం ఎంతో ఉంది. గౌతు లచ్చన్న నడయాడిన మండలం ఇది. ఇదే ఉద్యమ స్ఫూర్తితో పని చేయండి. మనకు క్యారెక్టర్ ఉన్న ముఖ్యమంత్రి కావాలి. క్రిమినల్ మైండ్‌తో ఉన్న సీఎం వద్దనేది మీరంతా చాటి చెప్పండి. క్రిమినల్స్ నుంచి రక్షణ పొందేందుకు ఈ పసుపు అవసరం మనకు ఉంది. లోకేశ్ సొంత తమ్ముడిలా నన్ను చూసుకుంటున్నారు. తిత్లీ తుపాను వచ్చినప్పుడు ఆయన మనకు అండగా నిలిచారు. 25 రోజుల్లో పరిహారం ఇచ్చిన ఘనత తెదేపాది అని రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు.

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రఘువర్మ గెలుపు



ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడుపై రఘువర్మ విజయం సాధించారు. తొలి ప్రాధాన్యతలో పాకలపాటికి 7,834 ఓట్లు రాగా, గాదె శ్రీనివాసులుకి 5,632, ఆడారి కిషోర్ కుమార్‌కు 2,548 ఓట్లు వచ్చాయి. విజయానికి అవసరమైన కోటా ఓట్లు రాకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. ఈ లెక్కింపులో విజయానికి అవసరమైన 8,372 ఓట్లు రఘువర్మకు లభించడంతో ఆయనను విజేతగా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. భాస్కర్ ప్రకటించారు. మొత్తం ఓట్లలో గాదె శ్రీనివాసులుకు 5,791, ఆడారి కిషోర్‌కు 2,709 ఓట్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైన ఈ లెక్కింపు ప్రక్రియకు 12గంటలకు పైగా సమయం పట్టింది. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 123 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.

# 37వ వార్డులో టీడీపీ విస్తృత ప్రచారం



మంగళవారం 37వ వార్డు పరిధిలో శ్రీనివాసనగర్ గ్రామంలో గల 3 బూత్‌లలో అనగా 214 ,218 ,219లో రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ మరియు 37వ వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గంకల అప్పారావు అధ్వర్యంలో మన ప్రియతమ నేత, మంత్రి గంట శ్రీనివాసరావును ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు ఎంత చక్కగా నిర్వర్తించారో ,చేసిన అభివృద్ధిని, ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలకు మరల గుర్తుచేస్తూ తమ అమూల్యమైన వోటు ముద్రను తెలుగుదేశం పార్టీ గుర్తుకు వేసి గంట శ్రీనివాసరావుని ఎమ్మెల్యేగా గెలిపించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్‌లు , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడతా

## స్వతంత్ర అభ్యర్థి కోన చిన్నారావు

డాబాగార్డెన్స్: ఎన్నో సంవత్సరాల నుంచి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంతున్నానని, తనను విశాఖ తూర్పు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కోన చిన్నారావు పేర్కొన్నారు. మంగళవారం తూర్పు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తన మ్యానిఫెస్టోను ప్రజలకు అందజేశారు. తాను స్థానికుడి నని, అన్ని వర్గాలతో మమేకమై ఉన్నానని తెలిపారు. తనను ప్రజలు ఆదరించి ఓట్ల ద్వారా ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కోన చిన్నారావు అభిమానులు ఈశ్వర్ రావు, ప్రసాద్, ఏకేశ్ కుమార్, బొడ్డు దేవి, సుజాత తదితరులు పాల్గొని కోన చిన్నారావును ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రచారం చేశారు. చిన్నారావు ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

# జగన్ సీయం పీఠాన్ని అధిరోహించడం ఖాయం

## వైకాపా ఎస్సీ సెల్ కార్యదర్శి మురళి



డాబాగార్డెన్స్: వైయస్సార్ సిపి పార్టీ అధినేత వైఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల అందరి సహాయ సహకారాలతో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడం ఖాయమని వైఎస్ఆర్సిపి విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అక్రమాన్ని విజయనిర్మల పేర్కొన్నారు. మంగళవారం తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ వైసిపికి పట్టం కట్టాలని కోరారు. వైకాపా ఎస్సీ సెల్ సెక్రటరీ నీలపు మురళి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి అక్రమాన్ని విజయనిర్మలను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బిసి అన్ని వర్గాల అభ్యున్నతి వైకాపా వల్లే సాధ్యం అన్నారు. ప్రచార కార్యక్రమంలో వైకాపా కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొని జై జగన్ అంటూ నినాదాలు చేశారు.

## దక్షిణ నియోజకవర్గ ప్రజలందరూ

# మా కుటుంబంతో సమానం

## ఎమ్మెల్యే వాసుపల్లి కుమారుడు సాకేత్



డాబాగార్డెన్స్: విశాఖ దక్షిణ నియోజకవర్గ ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో సమానమని అందరి కష్టసుఖాలను పాలు పంచుకుంటూ, తన తండ్రి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అహర్నిశలు కష్ట పడుతున్నారని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ కుమారుడు సాకేత్ పేర్కొన్నారు. మంగళవారం సాకేత్, టిడిపి నాయకురాలు, కనకమహాలక్ష్మి ఆలయ ట్రస్టీ గనగళ్ల సత్యవతి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాకేత్ మాట్లాడుతూ తన తండ్రి ఎల్లప్పుడూ దక్షిణ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలపై అలుపెరగని కృషిని అందిస్తున్నారని తెలిపారు. తమ కుటుంబంపై ఆదరాభిమానాలు చూపుతున్న ప్రజలందరికీ ఈ సందర్భంగా సాకేత్ ధన్యవాదాలు తెలిపారు. గనగళ్ల సత్యవతి మాట్లాడుతూ కార్యకర్తలను ప్రజలను సొంత మనుషులుగా చూడటంలో వాసుపల్లి కుటుంబం ప్రథమ స్థానాన్ని ఆక్రమించిశీదన్నారు. సాకేత్, సత్యవతిల ప్రచారానికి ప్రజలు హారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి నాయకులు, వాసుపల్లి అభిమానులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వాసుపల్లిని మరలా ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

# తనిఖీల్లో రూ.88వేలు స్వాదీనం

యలమంచిలి రూరల్: మండలంలోని పులపర్తి చెక్‌పోస్టు వద్ద నిర్వహించిన తనిఖీల్లో రూ.88వేలు పట్టుకున్నామని ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు. మునగపాక మండలం మెలిపాక గ్రామానికి చెందిన కూరగాయల వ్యాపారి కె.శ్రీనివాసరావు తుని నుంచి ఆటోలో ఉల్లిపాయల లోడుతో వస్తుండగా అతని వద్ద ఆధారాలు లేకుండా నగదు ఉండటంతో స్వాదీనం చేసుకున్నామని తెలిపారు.

# ఐటిఐ విద్యార్థులకు ఆన్‌లైన్‌లో పరీక్షలు వద్దు



నర్సీపట్నం: ఆన్‌లైన్ విధానంపై అవగాహన లేక ఐటిఐ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఆన్‌లైన్‌లో పరీక్షలు రాసేందుకు నిరాకరిస్తున్నారని ప్రైవేటు ఐటిఐల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బంగారునాయుడు తెలిపారు. మంగళవారం నర్సీపట్నంలో గల ఒక ప్రైవేటు ఐటిఐ విద్యార్థులు ఈ మేరకు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బంగారునాయుడు విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు కంప్యూటర్‌పై పరిజ్ఞానం ఉన్న వారు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. వీరందరికి ప్రభుత్వం ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించాలని యోచనలో ఉందన్నారు. విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన గురవుతున్న నేపధ్యంలో ఆఫ్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్షా కేంద్రాలు స్థానికంగా ఏర్పాటు చేయడానికి అవకాశం లేకపోవడం కూడా ప్రధాన కారణమన్నారు. విద్యార్థులందరికి తగు సమయాన్ని ఇచ్చి వారికి ఆన్‌లైన్ పరీక్షలపై అవగాహన కల్పించిన తర్వాత పరీక్షలు పెడితే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఏడాది జరిగే పరీక్షలు ఖచ్చితంగా ఆఫ్‌లైన్‌లోనే జరిపించాలని రాష్ట్ర వ్యాప్తంగా తమ సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

# చిన్నారులకు పోషకాహారాలు అందించండి

## అంగన్వాడీలో వెల్‌బేబీ షో నిర్వహణ



విశాఖపట్నం: గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ 10వ వార్డులో నెలకొన్న కేఆర్ఎం కాలనీ 1వ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పోషకాహార సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ నిర్వాహకులు చిన్నారులకు పోషకాహార విలువలు గురించి తెలియజెప్పారు. చిన్నారులలో ఆరోగ్యం, శారీరక దృఢత్వం చిన్న వయసులో తీసుకోవలసిన జాగ్రత్తలు, జీర్ణశక్తికి సంబంధించిన ఆహార నియమాలు గురించి వివరించారు. కేవలం చిన్నారులకే కాకుండా గర్భిణీలు, బాలింతలు చిన్నారుల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. పోషకాహార సంబరాలలో భాగంగా వెల్‌బేబీషో పోటీలు నిర్వహించారు. తల్లులకు పోషకాహార చక్రం గురించి తెలియజేస్తూ వయస్సు ప్రకారంగా తీసుకోవలసిన పోషకాహార విలువలు గురించి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఆర్. సుబ్బలక్ష్మి చిన్నారులకు పెట్టవలసిన ఆహారం, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. తదనంతరం 12మంది చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# యాక్షన్ టీమ్‌ల సమాచారం తెలిపితే నగదు బహుమతి



కొయ్యూరు: ఆంధ్రప్రదేశ్ మావోయిస్టు యాక్షన్ టీమ్ సభ్యులు, నాయకుల సమాచారం తెలిపిన వారికి రూ.5లక్షల నగదు బహుమతి ప్రకటించినట్లు మంప ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు యాక్షన్ టీమ్ సభ్యులు, నాయకుల పోస్టర్లను స్వయంగా ఎస్సై అతికించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మావోయిస్టుల సమాచారం తెలిస్తే విశాఖ పట్నం ఎస్పీ 9440796000, నర్సీపట్నం ఒఎస్‌డి 9440796002, పాడేరు డిఎస్పీ 9440904232, నర్సీపట్నం ఏఎస్పీ 9440796070, చింతపల్లి ఏఎస్పీ 9440796111 తెలియజేయాలని కోరారు.

# అభ్యర్థులకు రావికమతం ప్రజల అల్టిమేటం

రావికమతం: రావికమతం పంచాయతీ ప్రజలు అభ్యర్థులకు అల్టిమేటం జారీ చేశారు. ఈసారి ఎన్నికల్లో ఎవరైతే పంచాయతీ అభివృద్ధికి ముందుకు వస్తారో వారే ఓట్లు అడగాలని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రానికి చెందిన గొర్లె నాగేశ్వరరావు తన సొంత నిధులతో దీన్ని ఏర్పాటు చేశారు. రావికమతంలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, జూనియర్ కళాశాల మంజూరు చేస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చిన వారు మాత్రమే ఓట్లు అడగాలని గ్రామంలో ఫ్లెక్సీలు కట్టారు. వీటిని చూసి పలువురు చర్చించుకొంటున్నారు. దీనిపై పోటీ చేసే అభ్యర్థుల నుంచి స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నాతవరం: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి ఎస్.ప్రసన్న సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని ఆహారం విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేడిని తట్టుకునే ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్లకు సూచించామన్నారు. ఇప్పటికే చమ్మచింత ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందజేసినట్లు తెలిపారు.

# నాలుగో వార్డులో టీడీపీ ప్రచారం



మధురవాడ: రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే టీడీపీకి పట్టం కట్టాలని నాలుగో వార్డు అధ్యక్షుడు సోంబాబు అన్నారు. వార్డులో మంగళవారం నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం కొమ్మాది, దేవి మెట్ట, కె1, కె2, కె3, కోలోనిలలో గడపగడపకూ తిరిగి భీమిలి నుంచి పోటీచేస్తున్న సబ్బం హరి, అలాగే విశాఖ పార్లమెంట్ స్థానం నుంచి పోటీచేస్తున్న శ్రీభరత్ ను గెలిపించాలని కోరారు, కార్యక్రమంలో అర్బన్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీను, గోలగాని సన్యాసిరావు, పాతిన ప్రసాద్, బోయి రమాదేవి, జహనరె, జానకిరామ్, దాసరిఅనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు

రోలుగుంట: పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తహశీల్దార్ జాన్సన్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను చూశారు. కేంద్రంలో విద్యుత్, ర్యాంపు, తాగునీటి సౌకర్యాల కల్పనపై బిఎల్‌ఒలు, విఆర్‌ఒలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని చోట్ల ర్యాంపులకు చిన్న చిన్న మరమ్మత్తులు చేయాల్సి ఉందని, నాలుగైదు రోజుల్లో ఈ పనులు పూర్తవుతాయన్నారు. పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలు స్థానికంగానే ఉండాలని ఆదేశించారు.



**గ్రేటర్ విశాఖ 34వ వార్డు ఆంజనేయ స్వామి గుడి దగ్గర లెప్రసీ కాలనీ, కైలాసపురంలో జనసేన పార్టీ అధ్యక్షురాలు పసుపులేటి ఉషాకిరణ్ ప్రచారం ప్రారంభించారు. మహిళలు ఆమెకు హారతులిచ్చి నీరాజనం పలికారు.**
**ఈ కార్యక్రమంలో అనేకమంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు**

# తెల్లవారక ముందే పల్లెలో టీడీపీ ప్రచారం జోరు

## పంచకర్లకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



యలమంచిలి : నామినేషన్ ముగియడంతో టీడీపీ అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు తెల్లవాకర ముందే గ్రామలలో ఎన్నికల ప్రచారం మొదలు పెడుతున్నారు. ఇందిలో భాగంగా మంగళవారం నాడు లక్కవరం, పేట బయ్యవరం, గూంద్రబిల్లి, కృష్ణపురం, పులపర్తి, తదితర గ్రామలలో సుడీ గాలి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచకర్ల మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అమ్మలు చేసిన సంక్షేమ పథకాలు అమ్మలు కావలన మరిని కొత్త పథకాలు ప్రవేశపెట్టలన్నా మల్లి తెలుగుదేశం ప్రభుత్వన్నే అధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఇప్పటికే టీడీపీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు పెన్షన్ 3000 చేస్తానని బరోసా ఇచ్చారని గుర్తుచేసారు. అందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి ఆనంద్ కుమార్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అధిక మేజరిటితో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ఎంపీపీ కె. విజయబాబు, వైస్‌ఎంపీపీ గొన్నబత్తుల నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కాంద్రకోట చిరంజీవి, టీడీపీ నాయకులు గంజీ శ్రీను, యేడ్ల వాసు, కొలగాని నాగేశ్వరరావు, కిల్లాడి అప్పారావు, కొలగాని రమణ తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో మహిళా ప్రచారాన్ని అకట్టుకుంటున్న ఓటర్లు



యలమంచిలి : యలమంచిలి నియోజకవర్గంలో జనసేన పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న సుందరపు విజయ్‌కుమార్ తరుపున ఎన్నికల ప్రచారంలోకి మేము వసామంటు సందరపు సతీమణి సైలజా మరియు కుటుంబ సభ్యులు కల్పన తదితరులు మంగళవారం నుండి యలమంచిలి మరియు రాంబిల్లి మండలలో పలు గ్రామలలో సుందరపుకు మద్దతుగా ప్రచారం చేస్తు ఓటర్లను అకటుకొన్నారు. గ్లాస్ గుర్తుకు ఓటు వేసి విజయ్‌కుమార్‌ని ఎమ్మెల్యేగా అధిక మెజరిటితో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇప్పటికే సుందరపు మద్దతుగా తండ్రి సత్యనారాయణ, అన్నయ్య సతీష్‌కుమర్‌లు నియోజకవర్గంలో సుడిగాలి ప్రర్యటన నిర్వహించి పలువురిని పార్టీలోకి చెర్చుకొన సంఘటన తెలిసిందదే ఈ రోజు నుండి మహిళలు కూడా ప్రచారంలోకి రాడవంతో సుందరపు విజయ్‌కుమార్‌కు మరింత బలం చేకురింది.

# టీడీపీ తీర్ద పుచ్చుకున్న అన్నం వెంకటరావు వర్గీయులు

## కండువా వేసిన కొణతాల, ఆనంద్, పంచకర్ల



యలమంచిలి : మండలంలో మేజర్ పంచాయితీ అయిన ఏటికొప్పాక గ్రామంలో వైఎస్ఆర్‌సీపీలో భలమైన వర్గమైన అన్నం వెంకటరావు వర్గీయులు సోమవారం రాత్రి టీడీపీ ఏర్పాటు చేసిన భహిరంగ సభలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది.మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అనుచరుడు అయిన అన్నం వెంకటరావు కొణతాల, ప్రగడ, తెలుగుదేశం పార్టీలోకి వెలడంతో తటస్తంగా ఉన్న అన్నం వెంకటరావు కొణతాల పిలుపు మేరకు టీడీపీలో చేరేందుకు ఒప్పందం కుదరడంతో ఎంపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు సమక్షంలో ఏర్పాటు చేసిన భహిరంగ సమావేశంలో అన్నం వెంకటరావు తన అనుచరులతో చేరడంతో ఆనంద్, పంచకర్ల కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి ఆనంద్ మాట్లాడుతూ ఏటికొప్పాకతో తన తండ్రి అయిన విశాఖ డైరీ చైర్మన్ ఆడారి తులసీరావుకి పూర్వం నుండి రాజకీయంగా సంభందాలు ఉన్నయని ఈ గ్రామం నుండే సుగర్ ప్యాక్టరీ చైర్మన్‌గా రాజుల ఎంపిక జరిగేదని పూర్వం నుండి తెలుగుదేశం పార్టీకి ఏట్టికొప్పాక కంచుకోటలాంటి దని వర్నించారు. పంచకర్ల మాట్లాడుతూ గత ఎన్నికలలో అధిక సాతం ఓటులు ఏటికొప్పాక నుండే వచ్చాయని ఏ కార్యక్రమంలో మొదలు పెట్టిన ఏటికొప్పాకలో బండిమాంబ అమ్మవారిని దర్శంచుకొని మొదలు పెటడం అనవాయితీ అన్ని ఏటికొప్పాకకి ఒక చరిత్ర ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన అన్నం వెంకటరమణ మాట్లాడుతూ గత ఎన్నికలలో సర్పంచ్‌గా పోటీచేసి స్వల్ప అధిక్యంలో ఓటమి చెందిన రెండు ఎంపీటీసీలు తనవారినే గలిపించుకోవడం జరిగిందని అన్నారు. ఈ ఎన్నికలలో టీడీపీ అభ్యర్థిలకు అధిక మేజరిటీ తెచేందుకు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గొంతిన నాగేశ్వరరావు, ప్రగడ నాగేశ్వరరావు, దేవి ప్రసాద్‌రాజు, కాంద్రకొట చిరంజీవి, వైస్ఎమ్‌పీపీ గొన్నాబత్తుల నాగేశ్వరరావు, గొంతిన సతీష్, సన్యాసినాయుడు, ఎడ్ల వాసు, నాయకులు, పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ముగిసిన నామినేషన్ల పర్వం

దేశంలో సాధారణ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసింది. ప్రధాన పార్టీలన్నీ తమ పార్టీ తరఫున బరిలో నిలుపబోయే అభ్యర్థుల ఖరారుతోనే విజయావకాశాల గణాంకాలను బేరీజు వేసుకుంటున్నాయి. ఎన్నికలకు ముందు దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారాల పట్ల తమదైన విధివిధానాలతో పార్టీలు ప్రజల ముందుకురావటం పరిపాటి. కానీ ప్రధాన జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ రెండింటికీ దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాలు తమ ఎన్నికల నినాదాలుగా కనిపించటం లేదు. దేశ సరిహద్దుల చుట్టూ భావోద్వేగాలను ఎగదోసి పెట్టుబడిగా వాడుకోవటానికి బీజేపీ చేస్తున్న ప్రచార తీరు ఆందోళనకరం. సరిహద్దుకు ఆవల ఓ బూచి ఉన్నదని చెబుతూ తాము అధికారంలో ఉంటేనే దేశం సురక్షితంగా ఉంటుందని బీజేపీ చెప్పుకొస్తున్నది. దేశానికి అవసరమైన పటిష్ఠమైన ప్రభుత్వం, సమర్థమైన నాయకత్వం కేవలం మోదీ ద్వారానే సాధ్యమని బీజేపీ నమ్మబలుకుతున్నది. ఓ చాయ్‌వాలాగా ప్రధాని అయ్యి, చౌకీదారుగా దేశ రక్షణకు పాటుపడుతానని మోదీ అంటున్న మాటలకు కాంగ్రెస్ కూడా అదేతీరున స్పందిస్తున్నది. ఈ చౌకీదారు కొంతమంది కుబేరుల ప్రయోజనాలు కాపాడటానికే, ధనవంతుల కాపలాదారుగా పనిచేశారని, దేశంలోని కోట్లాది పేద ప్రజలకు నిజమైన రక్షణ ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమేనని రాహుల్‌గాంధీ ప్రతిస్పందిస్తున్నారు. మొత్తంగా వ్యక్తిగత విమర్శలు, దూషణలే ప్రచారాస్త్రాలుగా ఉండటం రాజకీయ పతనానికి పరాకాష్ట. మరోవైపు భద్రతా బలగాలు వాటి త్యాగాలను ఎన్నికల పెట్టుబడిగా వాడుకోజూడటం మరింత ఆక్షేపణీయం. 70 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలేవీ పరిష్కారానికి నోచుకోలేదు. నిరుద్యోగం, ఉపాధి కల్పన సమస్యలతో ప్రజలు దైనందిన సమస్యలు తీరని స్థితి ఇప్పటికీ ఉన్నదంటే రాజకీయపార్టీల చిత్తశుద్ధి లోపమే తప్ప మరేమీ కాదు. ఇక నేతల తీరు నానాటికీ ధనస్వామ్యానికి బాటలు వేస్తున్న స్థితికి అద్దం పడుతున్నది. ఇలాంటి పరిస్థితిలో రాజకీయ నిబద్ధత, దేశాభివృద్ధి పట్ల దార్శనికత నాయకత్వానికి అత్యవసరం. ఎన్నికల వేళ రాజకీయపార్టీల ప్రచార నినాదాలన్నీ ప్రజా సంక్షేమం, అభివృద్ధి విధానాల చుట్టూ తిరుగాలి. గత 2014 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఎంతమేరకు నెరవేరాయి, ఇప్పుడేమి చేయబోతున్నారనేవి ప్రచార నినాదాలు కాకపోవటం విడ్డూరం. అవినీతి కుంభకోణాల్లో యూపీఏ ప్రభుత్వం కూరుకుపోయిందన్న ప్రధాన ప్రచారాస్త్రంతో మోదీ దేశవ్యాప్తంగా ప్రజామద్దతును కూడగట్టుకున్నారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగాన్ని రూపుమాపుతానని, ఇంటికో ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇచ్చారు. తాము ఇచ్చిన హామీ ఏది ఏ మేరకు అమలుచేశారో చెప్పుకునే స్థితిలో బీజేపీ లేదన్నది వాస్తవం. ఈ వాస్తవాన్ని కప్పిపెట్టేందుకు మోదీ ప్రభుత్వం కేంద్ర గణాంకసంస్థలకు తప్పుడు లెక్కలు ఇవ్వటం, వాస్తవ గణాంకాలు ఇవ్వకపోవటం లాంటి చర్యలకు పాల్పడింది. మరోవైపు కాంగ్రెస్‌పార్టీ కూడా బీజేపీ తోవలోనే నడుస్తుండటం ఆశ్చర్యకరం. సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ ప్రతి ఎన్నికల సందర్భంలోనూ ఏదో ఒక జనాకర్షక నినాదం తో ప్రజల ముందుకు రావటం పరిపాటి. ఇంటికో బర్రె, గొర్రె మొదలు గరీబీ హఠావో నినాదం దాకా సంక్షేమ జనాకర్షక నినాదాలతో కాంగ్రెస్ కాలం వెళ్లదీసింది. ఇప్పుడు అలాంటి నినాదం అంటూ ఏమీ లేకుండానే మోదీ మానియాలో పడి అభివృద్ధి సంక్షేమ రాజకీయాలను మర్చిపోయింది. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు పక్కరాష్ట్రం ఏపీలో చంద్రబాబు కూడా అదే బాటలో నడువటం కనిపిస్తున్నది. రాజధాని నిర్మాణం, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ఘోరంగా విఫలమై చంద్రబాబు అన్నింటా వైఫల్యాలతో తీవ్ర ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్నాడు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పసిగట్టిన చంద్రబాబు ఎటూ పాలుపోక పక్కరాష్ట్రం బూచీ ఎంచుకున్నాడు. నిజానికి అభివృద్ధి సంక్షేమ పథకాల రూపకల్పనలో, అమల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిన కేసీఆర్ ఏ రూపంలో అయినా, ఎవరికైనా ఆదర్శమే. సరిహద్దు ప్రాంతాలుగా ఉన్న మహారాష్ట్ర గ్రామాల ప్రజలు తమను తెలంగాణలో కలుపాలనే డిమాండ్ చేస్తున్న తీరుగా, కేసీఆర్ కూడా తమ పాలకుడిగా, మార్గదర్శకుడిగా ఉండాలని ప్రజలు కోరుకోవటంలో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు. కేసీఆర్‌ను ఆంధ్ర ప్రజల అభివృద్ధి సంక్షేమాలకు వ్యతిరేకిగా చూపాలనుకుంటున్న బాబు మాటలు నమ్మేంత అమాయకులు కాదు అక్కడి ప్రజలు. ప్రజలకు కావాల్సింది పడిగట్టు పదాలు, మాయమాటలు కాదు, భవిష్యత్ దర్శనంతో అభివృద్ధి సంక్షేమాలను చేపట్టే సమర్థ నాయకత్వం.

# భీమిలి డివిజన్ ఐదవ వార్డ్ లో అవంతీ ప్రచారం



భీమునిపట్నం : భీమిలి డివిజన్ ఐదవ వార్డ్ లో భీమిలి నియోజకవర్గ వై.సి.పీ. అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు ఆయన కుమార్తె డాక్టర్ ప్రియాంక లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను స్థానికంగా ఇక్కడే ఉంటానని ఎల్లవేళలా మీ కష్టసుఖాల లో పాలు పంచుకుంటానని హామీ ఇచ్చారు. భీమిలిని అన్ని రంగాలలో అబివృద్ది చేస్తానని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు సంక్షేమానికి వైసిపి పెద్ద పీట వేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జీరు సుజాత,జీరు.వెంకటరెడ్డి, చిల్ల.భాస్కర్ రెడ్డి,జే ప్రసాద్ తఃదితరులు పాల్గొన్నారు

**అనాధాశ్రమం పిల్లలకు అన్నసమారాధన**

భీమునిపట్నం మంగళవారం చిట్టివలస , మేకల వారి కళ్ళాలు కు చెందిన మేకల ముత్యాలరావు , మేకల శ్రీనివాసరావు , రంగూరి గిరి, మైలపిల్లి కొండబాబు, మైలపిల్లి రామకృష్ణ వారు శ్రీ పోలిపల్లి పైడితల్లిమ్మ చదున దగ్గర అన్నసమారాధన కార్యక్రమం లో కరుణ నిలయం అనాధాశ్రమం పిల్లలకు అందజేసారు ఈ కార్యక్రమం లో వెంపాడ శ్రీనివాసరెడ్డి , వెంకటలక్ష్మి , సూరి , అవినాష్ పాల్గొన్నారు

# ప్రచారంలో హోరెత్తిస్తున్న శరగడం పత్నిరావు



ములగాడ: రోజు రోజుకి 48 వార్డులో విస్తృత ప్రచారం చేస్తూ ప్రజల మనసుల్లోకి మళ్ళ విజయప్రసాద్ అందరికీ గుర్తు ఉండేలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శరగడం పత్నిరావు అన్నారు ఇంటింటా నవరత్నాల ప్రచారాన్ని రోజు రోజుకి హోరెత్తిస్తున్నారు ప్రచారంలో ఆయన మాట్లాడుతూ జగనన్న నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగు నింపేలా నవరత్నాల పథకాలను అమలు చేశారని రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మళ్ళ విజయప్రసాద్ అదేవిధంగా పార్లమెంట్ సభ్యులు ఎన్ వి వి. సత్యనారాయణ గెలిపించాలని ఆయన కోరారు అబద్ధాలతో మోసం చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడిపై ప్రజలకు నమ్మకం లేదని వీరికి తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నాయకులు 48 వార్డు అధ్యక్షులు వాసు మాజీ కార్పొరేటర్ పిల్ల కన్నబాబు ధనలత నర్సింగ్ రావు హేమలత అధిక శాతంలో మహిళలు పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ప్రచారంలో దూసుకుపోతున్న పల్లా



గాజువాక : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందువల్ల ప్రజలందరూ టిడిపికి ఓటు వేసిగెలిపించాలని గాజువాక టిడిపి అభ్యర్థి పల్లా.శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం జీవీఎంసి 62వ వార్డు పలు కాలనీలలో పార్టీ నాయకులు,కార్యకర్తలతో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అందులో భాగంగా ఇంటింటికి వెల్లి టిడిపి ప్రభుత్వం గడిచిన 5ఏళ్ల పరిపాలనలో చేసిన అభివృద్ధి పనులు,ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ,మల్లీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి పనులు ,సంక్షేమ పథకాలను పల్లా వివరించారు.ఎం.పి అభ్యర్థి భరత్ మాట్లాడుతూ



తెలుగుదేశం హయాంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని అన్నారు.తనకు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.గాజువాకలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించిన ఘనత టీడీపీకే దక్కిందన్న ఆయన గత ఎన్నికలలో ఇచ్చిన హమీలను శతశాతం నెరవేర్చి విశాఖలో ఉన్న అన్ని నియోజకవర్గలలోకెల్లా గాజువాకను అభివృద్దిలో మొదటిస్థానంలో నిలిపిన నాయకుడు పల్లా శ్రీనివాసరావు అని అన్నారు .ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావు ,ఎం.పిగా తనకు ప్రజలంతా ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గంధం.శ్రీనివాస్,పల్లా ఈశ్వరమ్మ,అధికసంఖ్యలో మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమకవి సమయం

## మహా మనిషి

విశ్వనాథ దత్తా
భువనేశ్వరీ దేవి
దంపతుల తనయునిగా
జన్మించి
యుక్త వయస్సునందు
జ్ఞాన సముపార్జనతో
నిర్వికల్ప సమాధి స్థితిని
సాధించి
రామకృష్ణుని
ప్రియ శిష్యునిగా ఎదిగి
మానవ జాతికి మేలు
చేయగల మహాశక్తి
అని కొనియాడబడి
ఆధ్మాత్మిక జ్ఞానమే
ప్రపంచాన్ని శాంతి
మార్గము వైపు
నడిపిస్తుందని
అంతర్వాణి ప్రభోదముతో
సత్ ప్రవర్తనను
అనుసరింపజేయుటయే
మానవజాతి మనుగడకు
సోపానమని
మతమంటే
మూఢ విశ్వాసం
కాకూడదని
విశ్వమత సభలో
విశదీకరించి
జాతిని జాగృతము చేయ
సంకల్పించి మానవజాతికి
మహోదయాన్ని అందించిన
మహా మనిషి వివేకానందుడు

...కవితా రచన
ఆర్.శంకర్

# పంచాంగం

మాసం : ఫా॥ బహుళ ; తిథి : సప్తమి రా.12.33; జ్యేష్ఠ ప.12.03; రా.వ.8.26ల 10.07

బుధవారం 27-03-2019

**మేషం** : కాంట్రాక్టర్లకు సదవకాశాలు లభించినా ఆర్థిక ఒత్తిడి ఎదుర్కొనక తప్పదు. కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. **వృషభం** : ఇంటర్వ్యూలలో శ్రద్ధ వహిం చండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకండి. **మిథునం** : రావలసిన బకాయిల విషయంలో మెళుకువ అవసరం. సోదరీ, సోదరు లతో ఏకీభావం కుద రదు. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్నేహ పరి చయాలు విస్త రిస్తాయి. **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహిం చండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **సింహం** : మీ ఆదాయానికి మించి ఖర్చులు అధికమవుతాయి. మీ సంతానం చదువుల్లో బాగా రాణిస్తారు. నిర్మాణ పథకాలలో పురోభివృద్ధి కానవస్తుంది. ఉద్యోగస్తులు తోటివారి కారణంగా అధికారులతో మాట పడవలసి వస ్తుంది. షేర్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. పండ్లు, పూలు, కూరగాయల వ్యాపారస్తులుకు లాభదాయకం. **కన్య** : లిటిగేషన్ వ్యవహా రాలలో జాగ్రత్త వహించండి. ధనం సమయానికి అందుట వలన సంతృప్తి కాన వస్తుంది. బంధుమిత్రులతో సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత ప్రయా ణాలు అనుకూలిస్తాయి. **తుల** : కందులు, ఎండుమిర్చి, స్టాకిస్టులు, వ్యాపారస్తులు సంతృప్తి కానవస్తుంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. రచయితలకు, ప్రేమాను బంధాలు బలపడతాయి. రాజకీయాల్లో వారికి తెలివితేటలకు మంచి గుర్తింపు లభిస్తుంది. **వృశ్చికం** : కుటుంబీకుల నుంచి సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. ఫ్యాన్సీ, సుగంధ ద్రవ్య, రసాయన వ్యాపారస్తులకు లాభదాయకం. ఉపాధ్యాయులు ఒత్తిడి సమస్యలకు లోనవుతారు. ఎదుటివారు మీకు సమఉజ్జీలేనని గ్రహించండి. గత అనుభవాలు జ్ఞప్తికి రాగలవు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు అనుకూలిస్తాయి. **ధనుస్సు** : స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. మార్కెటింగ్ రంగాల్లో వారికి, పత్రికా, ప్రైవేటు సంస్థల్లో వారికి మార్పులు అనుకూలిస్తాయి. **మకరం** : ఉపాధ్యాయులకు ఒక సమాచారం ఆసక్తి కలిగి స్తుంది. స్త్రీలు ప్రముఖుల సిఫార్సుతో దైవ దర్శనాలను త్వరగా ముగించుకుంటారు. **కుంభం** : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. **మీనం** : ఆర్థిక విష యాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. కాంట్రాక్టర్లకు అధికా రులతో అవగాహన కుదరదు.

# నవరత్నాల పై విస్తృతంగా ప్రచారం వార్డు అధ్యక్షులు పుర్రి సురేష్ యాదవ్

ములగాడ: వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకుని రావాలని ఉద్దేశంతో 47 వ వార్డు పరిధిలో గల నెహ్రూ నగర్ హిమాచల్ నగర్ ములగాడ ప్రాంతాల్లో వార్డు అధ్యక్షులు ఆధ్వర్యంలో మంగళవారం వైయస్సార్సీపి పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి ఇంటింటా నవరత్న కరపత్రాలు పంచుతూ వాటి గురించి వివరించారు అనంతరం వార్డు అధ్యక్షులు పుర్రి సురేష్ యాదవ్ మాట్లాడుతూ నవరత్నాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని జగనన్న అధికారంలోకి వస్తే మూడువేల రూపాయలు పెన్షన్లు చేస్తామన్నారు దీనిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జగన్ పథకాలను కాఫీ కొడుతున్నారని దీన్ని ప్రజలు అందరు గమనించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని సరైన బుద్ధి చెప్పాలని అన్నారు ఇదేవిధంగా మన ప్రాంతంలో ముందు అభివృద్ధి అనే పదాన్ని నిలువెత్తు సాక్ష్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు మళ్ళ విజయప్రసాద్ అని ఆయన పేరు చెప్తే చాలు తెలుగుదేశం పార్టీకి వణుకు పడుతుందని రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు ఫ్యాను గుర్తుపై వేసి పార్టీని విజయంలో తీసుకొని రావాలని ఆయన కోరారు ఇదే విధంగా 49 వార్డు పరిధిలోగల మల్కాపురం ప్రకాష్ నగర్ త్రినాధ పురం ప్రాంతాల్లో వార్డు అధ్యక్షులు పిలక రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రావాలి జగన్ కావాలి జగన్ అంటూ వార్డులో నినాదాలు చేస్తూ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ప్రచారంలో వార్డు అధ్యక్షులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదే విజయం అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో గాలి సన్యాసిరావు కృష్ణ అప్పారావు రాంప్రసాద్ పెంటారావు కృష్ణ స్వాతి అనిల్ కొల్లి నూక రెడ్డి బల్ల లక్ష్మణరావు చట్టి నూకరాజు మహేష్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సింహాచలం పట్టపగలు చోరీ 3 తులాల బంగారం 50 వేల నగదు చోరీ



సింహాచలం :72 వ వార్డు పరిధి సింహాచలం గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా సాయి నిలయం లో రాబరీ జరిగింది. వివరాల్లోకి వెళితే పీలా రమణ ఏ ఎస్ ఐ ఏఆర్ కానిస్టేబుల్. ఎలక్షన్ డ్యూటీ మేరకు గత ఐదు రోజులుగా ఇంట్లో ఎవరూ లేని కారణంగా డోర్ లాక్ చేసుకుని ఎలక్షన్ డ్యూటీ కి వెళ్ళిపోయారు. మరల తిరిగి వచ్చి చూడగా ఇంట్లో సామాన్లు మరియు బీరువా తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి అన్ని వెతకగా మూడు తులాల గోల్డ్ 50000 నగదు పోయినట్లు నిర్ధారణ అయింది. అతను వెంటనే గోపాలపట్నం పోలీసులకు సమాచారం ఇచ్చారు. తక్షణమే గోపాలపట్నం క్రైమ్ పోలీసులు స్పందించి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని పర్యవేక్షిస్తున్నారు. ఈ కేసుని గోపాలపట్నం క్రైమ్ ఎస్ఐ తమ్మి నాయుడు ఈ కేసును పర్యవేక్షిస్తున్నారు.

# అభివృద్ధి భారతావని బిజెపితో సాకారం దగ్గుబాటి పురంధేశ్వరి

విశాఖపట్నం : పేదరికం లేని భారతావని బిజెపి ప్రభుత్వ హయాంలో , మోదీ పాలనతో సాకారం అవుతుందని విశాఖ పార్లమెంటరీ బిజెపి అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. మంగళవారం ఉదయం అమె తన ప్రచారాన్ని వుడాపార్కు నుంచి ప్రారంభించారు. విశాఖ ఎంపీ కె.హరి బాబుతో కలసి బీచ్‌రోడ్డులో వాకర్స్‌ను కలసి ప్రాచారం నిర్వహించారు. అనంతరం తూర్పు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిని సుహాసిని ఆనంద్‌తో కలసి జాలారిపేటలో ప్రచారం జరిపారు. ఈ సందర్భంగా మత్స్యకార మహిళలతో ఆమె మాట్లాడారు. విశాఖలో గతంలో తాను ఎంపీగా సేవలు అందించానని, తనకు నగరంపై విస్తృత అవగాహన ఉందన్నారు. రాష్ట్రానికి ఆర్థిక రాజధానిగా నిలుస్తున్న విశాఖను మరింత అభివృద్ధి చేసే దిశగా కృషిచేస్తానన్నారు.

**పేదలకు అభివృద్ధి ఫలాలు.....**

అవినీతి లేని సుపరిపాలన బిజెపితో సాకారం అవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కమలం గుర్తుపై ఓటు వేసి బిజిపిని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడానికి మోదీ నిరంతరం అనేక పథకాలు ప్రారంభించడం జరుగుతోందన్నారు. బాలికా విద్య, అందరికీ ఆరోగ్యం, స్త్రీ సంక్షేమానికి వివిధ ఫథకాలను ప్రవేశ పెట్టి అమలు జరుపుతున్నారని వారికి వివరించారు. దళారీలు లేని సంక్షేమ రాజ్యం మోదీ పాలనతో ప్రజలకు చేరువవుతోందన్నారు. మోదీ ప్రారంభించిన స్వచ్ఛభారత్ మిషన్ పరిశుభ్ర భారతావనిని ప్రపంచానికి పరిచయం చేసిందన్నారు.

నేడు ప్రతీ ఇంటిలో మరుగుదొడ్డి నిర్మాణం జరిగే దిశగా మోదీ ప్రభుత్వం సహకారం అందించిందన్నారు. కార్యక్రమంలో స్థానికి బిజెపి నాయకులు, పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

**ప్లాట్లు అమ్మకంనకు గలవు**
సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

## పాలిసెట్ ప్రవేశ పరిక్షకు ఉచిత శిక్షణ ఏప్రిల్ 5 నుండి 25 వరకు

భీమునిపట్నం : ఈ నెల 30 న జరిగబోయే పాలిసెట్ ప్రవేశ పరిక్షకు భీమిలి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఏప్రిల్ 5 నుండి 25 వరకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు కళాశాల ప్రిన్సి పాల్ పి.వి. శ్రీనివాసరావు విలేఖరులకు తెలిపారు.పాలిసెట్ ప్రవేశ పరిక్షకు సబంధించి దరఖాస్తుకు నాలుగు వందలు చెల్లించి కళాశాలలో అన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని అన్నారు. పదవతరగతి పరిక్షలు రాస్తున్న మరియు పూర్తి అయిన విద్యార్థులు అర్హులని తెలిపారు.ఉచిత శిక్షణకు హాజరయ్యే వారు ఏప్రిల్ 4 లోపు కళాశాలలో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.

అన్‌లైన్ లో దరఖాస్తులకు 9912342 045,9989210028 ఉచిత కోచింగ్ కు 9912344410, 9441486462 నెంబర్లు ను సంప్రదించాలని కోరారు.

## నేడు యువతీ, యువకులకు వీఎస్ఈజెడ్ కంపెనీలో ఇంటర్వ్యూలు

సబ్బవరం : కృషి టెక్నోసాఫ్ట్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నేడు బుధవారం ఉదయం 9గంటల నుండి దువ్వాడ వీఎస్ఈజెడ్ డైమండ్స్ కంపెనీలో గల వివిధ పోస్టులకు యువతీ,యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని కృషి టెక్నోసాఫ్ట్ సొల్యూషన్స్ నిర్వాహకులు మంగళవారం విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటర్వ్యూలు 10వ తరగతిపాస్, ఇంటర్, డిగ్రీ, బిటెక్ విద్యార్హత కలిగిన విద్యార్థులు బయోడేటాతో హాజరు కావాలన్నారు. అభ్యర్థులు ఆధార్, కుల ధృవీకరణ పత్రం విద్యార్హత పత్రాలు 3పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 27న సబ్బవరంలో ఉన్న ఆర్ఆర్ కాంప్లెక్స్‌లో ఉన్న తమ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9491909501, 9492429365 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## పేదల అభివృద్ధి వైసిపితోనే సాధ్యం

నాతవరం : పేదల అభివృద్ధి చెందాలంటే వైసిపికి ఓటు వేయాలని వైసిపి నర్సీపట్నం నియోజకవర్గ అభ్యర్థి పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. మండలంలోని తాండవ, మాధవనగరం, ఊటమల్ల, తాళ్లపాలెం, వల్సంపేట, మర్రిపాలెం, వెన్నలపాలెం, డి.ఎర్రవరం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రైతులకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. వైసిపితోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వైసిపి విజయానికి పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. వైసిపి విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు.

## అనధికారికంగా తరలిస్తున్న 1,37,000లు నగదు పట్టివేత



పట్టుబడిన నగదు

నర్సీపట్నం : నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల చెట్టు పల్లి వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద అనధికారికంగా తరలిస్తున్న 1,37,000లు నగదు పట్టుకున్నట్లు నర్సీపట్నం రూరల్ ఎస్సై టి.శ్రీను తెలిపారు. మంగళవారం నర్సీపట్నం నుంచి కొత్తకోట వెళ్తున్న హీరోప్లజర్ ఏపీ31డిక్స్ స్కూటీ ను తనిఖీ చేయగా లక్ష 1,37,000 నగదు ఉన్నట్లు గుర్తించారు. కొత్తకోటకు చెందిన సేనాపతి బాబురావు అనే వ్యక్తిని ప్రశ్నించగా నగదు సంబంధించిన సరైన లెక్కలు తెలియపరచనందున రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ పడాల్ సమక్షంలో నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎఎస్ఐ డి.చిట్టిబాబు, వీఆర్వో, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాజకీయ పార్టీలన్నీ మేనిఫెస్టోలలో బాలలకు ప్రాధాన్యత కల్పించండి

### సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం




విశాఖపట్నం : వచ్చే నెలలో దేశవ్యాప్తంగా జరగనున్న పార్లమెంటు, రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో బాలల హక్కులు రక్షణ, వారి సంక్షేమానికి పెద్ద పీట వేయాలని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర అధ్యక్షులు మేనిఫెస్టోల తయారీ కమిటీల సభ్యులకు వ్యక్తిగతంగాను, సాంకేతిక సాధనాల ద్వారా సమర్పించినట్లు ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం అన్నారు. మంగళవారం శివాజీపాలెంలో జరిగిన ఫోరం జిల్లా సర్వసభ్య సమా వేశంలో పాల్గొన్న గొండు శీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన.ఎ.రఘువీరారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిమిడి కళా వెంకటరావు, వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు, మాజీ మంత్రి తమ్మినేని శీతారాం, జె.పి.రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మినారాయణతో పాటు జనసేన, సీపీఐ, సీపీయం పార్టీల అధినేతలకు బాలలకు ఉపయుక్తమైన 9 అంశాలను ప్రాధాన్యం లోకి తీసుకొని బాలల పక్ష పార్టీలుగా నిలవాలని కోరినట్లు చెప్పారు. ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి.శకుంతల మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బాలికలపై జరుగుతున్న దాడులపై తక్షణమే ప్రభుత్వాలు స్పందించేలా చర్యలు చేపట్టాలని కోరినట్లు చెప్పారు. ఫోరం జిల్లా మహిళా కన్వీనర్ జి.సత్యవతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తిర్లంగి హరి, జె.వి.కుమార్, కె.ఎల్లయ్య, పి.శేఖర్, బి.ఎల్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పూజలు



పూజలో పాల్గొన్న పీఏసీయస్ అధ్యక్షులు అల్లు రామునాయుడు దంపతులు, తెదేపా నాయకులు

మాకవరపాలెం ; నవ్యాంధ్ర ప్రదేశ్‌కు మళ్లీ చంద్రబాబ నాయుడు ముఖ్యమంత్రి కావాలంటూ మాకవరపాలెం మండలం శెట్టిపాలెంలో నాయకులు, కార్యకర్తలు కామధేనువు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఏసీయస్ అధ్యక్షులు అల్లు రామునాయుడు దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో భాగంగా కామధేనువు అమ్మ వారి ఆలయం వద్ద హెూమాలు, నిర్వ హించి అమ్మ వారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెదేపా సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజ లంతా చంద్రబాబు నాయుడు పాలన కావాలని కోరుకుంటున్నా రన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న దృష్ట్యా మళ్లీ ఆయనే రావాలన్నదే ప్రజల అభిమత మన్నారు. రాష్ట్రంలో చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలే మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేలా చేస్తాయని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు రుత్తల శేషు కుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 23వ వార్డులో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఎన్నికల ప్రచారం



విశాఖపట్నం : 23వ వార్డులో.. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, టిడిపి కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్నారు. మంథావారి వీధి, చాకలిపేట ఇసుక కొండ వీధి, తదితర ప్రాంతాల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. పేదలకోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు కు మరోమారు పట్టం కట్టాలని.. ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసం..ఐదేళ్లు ప్రజల్లోనే ఉన్నానని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం అహర్నిశలు శ్రమించిడమే కాకుండా అసెంబ్లీలో కూడా అనేకమార్లు గళం వినిపించి సమస్యలు పరిష్కరించామని..గుర్తు చేశారు. ప్రజలు అడిగిన అన్ని అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని తెలిపారు. ఈ ఐదేళ్ల కాలంలో దక్షిణ నియోజకవర్గాన్ని గణనీయంగా అభివృద్ధి చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందని కొనియాడారు. ఎమ్మెల్యేగా ఏసీ రూముల్లో అంకితం కాకుండా ప్రజల కోసం మండుటెండల్లో భారీ వర్షాల్లో పెను తుఫాన్ లో సైతం శ్రమించానని అన్నారు పేదల కష్టాలను తన కష్టాలు గా భావించి వారికి అండగా నిలిచి ఆదుకున్నానన్నారు. భక్తుల కష్టాలను గమనించి ఇసుక కొండ సత్య దేవుని కొండకు 7 కోట్ల రూపాయలతో రోడ్డు వేస్తున్నట్టు తెలిపారు రోడ్డు పనులు త్వరలోనే పూర్తి కానున్నాయని వెల్లడించారు. కోట్ల రూపాయలు వ్యయం చేసి 23 వార్డులో.. రోడ్లు మురుగు కాలువలు ఆధునీకరించామన్నారు. త్రాగునీరు కష్టాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో నిరంతరం శ్రమించా నన్నారు.

దక్షిణ లోని నిరుపేదల కోసం 15వేల ఇళ్లను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.

ఈ అయిదేళ్లలో గణనీయమైన అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల మన్ననలు పొందాను అన్నారు.పరిష్కరించామని వెల్లడించారు. కార్యక్రమంలో బంగారు రవిశంకర్ జెర్రిపోతుల ప్రసాద్ కేదారి లక్ష్మి గుంపెన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒక నామినేషన్ తిరస్కృతి

### - రిటర్నింగ్ అధికారి ఎన్.ఎస్.వి.బి వసంతరాయుడు

పెద్దాపురం : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి 39-పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి శాసనసభ్యులుగా నామినేషన్లు వేసిన 14 మంది అభ్యర్థులలో ఒక నామినేషన్ ను తిరస్కరించబడి 13 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించడం జరిగిందని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎన్.ఎస్.వి.బి వసంతరాయుడు మంగళవారం తెలిపారు. తెలుగుదేశం పార్టీతరుపున నిమ్మకాయల రంగనాగ్ నామినేషన్ తెలుగుదేశం పార్టీ మెయిన్ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్పకు బదులుగా నామినేషన్ దాఖలు చేశారు. మెయిన్ అభ్యర్థి నామినేషన్ అంగీకరించుట వలన నిమ్మకాయల రంగనాగ్ నామినేషన్ ను తిరస్కరించదమైనదని తెలిపారు. మిగిలిన 13 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నందున వారి నామినేషన్ ను అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో స్కూటిని నిర్వహించడం జరిగిందని ఆర్వో తెలిపారు.ఆమోదించిన 13 మంది అభ్యర్థులలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నిమ్మకాయల చిన రాజప్ప, భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల దొరబాబు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట రామ్ కుమార్, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ (వైఎస్ఆర్ సిపి)పార్టీ అభ్యర్థి తోట సరస్వతి (వాణి),పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి వేటుకూరి అమ్మన్న, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి గోరకపూడి చిన్నయ్య దొర, జన జాగృతి పార్టీ అభ్యర్థి కలిదిండి రమణమ్మ, ప్రజాశాంతి పార్టీ అభ్యర్థి కొండిపూడి రవిబాబు, జనసేన పార్టీ అభ్యర్థి తుమ్మల రామ స్వామి(బాబు),ముందడుగు ప్రజా పార్టీ అభ్యర్థి దివిలి సతీష్, స్వతంత్ర అభ్యర్థులుగా తోట వెంకట నరసింహం,జోకా వెంకట శ్రీనివాస్ విజయ్ కుమార్, తుమ్మల శ్రీ ఆంజనేయులు నామినేషన్లు ఆమోదించడం జరిగిందని ఆర్వో వసంత రాయుడు తెలిపారు. ఈ నెల 28 వ తేదీన అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ ఉంటుందని తెలిపారు.

## కనీవినీ ఎరుగని రీతిలో సీతారాం నామినేషన్





అనకాపల్లి : జనసేన పార్టీలో ఉన్న సమయంలో నియోజకవర్గ ప్రజలకు సొంత నిధులతో అనేక సేవలందించిన కొణతాల సీతారాం తన నామినేషన్ రోజున తనంటే ఏమిటో నిరూపించుకున్నారు. ఆయన నామినేషన్ ప్రక్రియకు అనకాపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అశేష జనం తరలిరావడం విశేషం. మిగతా నాయకులు మాదిరిగా కాకుండా సీతారాం ఎడ్ల బండి మీద తరలివెళ్లి తనకు రైతుల మీద ఉన్న అభిమానం చాటుకున్నారు. సీతారాం స్వగృహం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అనకాపల్లి గవర పాలెం మీదుగా సుంకరమెట్ట చేరుకుని అక్కడ నుంచి మెయిన్ రోడ్డు గుండా సాగింది.

పార్టీలు బలపరచిన అభ్యర్థులు సైతం మద్దతు దారుల కోసం వెతుక్కుంటున్న నేటి పరిస్థితుల్లో సీతారాం కోసం నియోజకవర్గ పరిధిలోని జనం స్వచ్ఛందంగా తరలి రావడం అందరినీ ఆకట్టుకుంది. ఒక స్వతంత్ర అభ్యర్థి ఈ తరహా ఆదరణ సంపాదించుకోవడం అనేది నేటి పరిస్థితుల్లో ఒక గొప్ప రాజకీయ అధ్యాయమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అనకాపల్లి రాజకీయాల్లో మార్పు తీసుకొచ్చే పరిస్థితి కూడా ఈ పరిణామాలు సృష్టించగలవని వారు భావిస్తున్నారు. ఈ కార్య క్రమంలో షేక్ ఉమర్, దాడి బుజ్జి, ఉత్తాడ రామ రాజు, కాంద్రే గుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, దాడి పరదేశినాయుడు, పామ్ పైడిరాజు, మారిశెట్టి శ్రీనివాసరావు, పందు గోవింద్, శ్యామ్ లాల్, రాజనాల శ్రీకాంత్, సి.హెచ్.భాను .ఐనాల నాయుడు, కోరుకొండ సురేష్, కోరుకొండ జగదీష్, కాకినాడ రాజేష్, ఎస్.జి.ఎఫ్.గోపి, తదితరులు పాల్గొన్నారు.

## పుదుచ్చేరి ఎన్నికలలో 10మంది అభ్యర్ధులు నామినేషన్

యానాం : పుదుచ్చేరి పార్లమెంటరీ, తట్టాం చాఇడి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో 10మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. తట్టం చావడి ఉప ఎన్నికలలో పోటీ చేయడానికి ప్రధాన పార్టీల తరపున డిఎంకె అభ్యర్థి వెంకటేషన్, ఎన్.ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి పి.వెదుంజెశియన్‌లు 4సెట్ల నామపత్రాలు నామ్ తమిళార్ కట్చి అభ్యర్థిగా గౌరీ, ఏకిడి ఆర్ముగం, కుబేరన్ ఒక్కో నామ పత్రాన్ని దాఖలు చేశారు. తట్టించావడి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.స్మిత వాటిని స్వీకరించారు. ఎంపీ పోటీకి నంద జయశ్రీకరన్, ఎన్.ఆర్ కాంగ్రెస్ డమ్మి అభ్యర్థికి వి.అర్ముగం, కాంగ్రెస్‌పార్టీ డమ్మి అభ్యర్థిగా ఫాతిమా రాజ్ బహుజన సమాజ్‌పార్టీ అభ్యర్థిగా ఎన్.తిరుజ్ఞానం, రాజీవ మణిదై అలియాస్ వార్డు మేరీ రిటర్నింగ్ అధికారి అరుణ్ వద్ద నామపత్రాలు దాఖలు చేశారు. పుదుచ్చేరి కాలాపేట నియోజకవర్గాలకు నామపత్రాలు దాఖలు గడువు మంగళవారంతో ముగియనున్నది. బుధవారం నామపత్రాలు పరిశీలన, శుక్రవారం వరకు ఉపసంహరణకు గడువు వున్నట్లు అధికారులు తెలిపారు.

## ఘనంగా పరిదేశిమాంబ పండుగ



పరవాడ: పరవాడ మండలము భరణికము గ్రామ ప్రజల ఆరాధ్య దేవతైన పరిదేశమాంబ పండుగ మంగళవారము అంగ రంగవైభవంగా జరిగింది.ముందుగా పెందుర్తిటిడిపి ఎమ్మేల్యే అభ్యర్థి బండారుసత్యనారాయణమూర్తి, జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాదరావు, భరణికము తాజామాజీసర్పంచ్ బొండా తాతా రావు, దాట్లగణేష్ రాజు,రెడ్డిశ్రీనువాసురావు, వియ్యపుచిన్నా, బొండాఅప్పారావు మాష్టర్, పెదిశెట్టిరామారావు, బొండా సన్ని దేముడు, వైసిపి నాయకులు పెదిశెట్టిశేఖర్ తదితర్లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అందరూ వేకువజామునుండే అలయవద్దకుచేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరము సాయంత్రము ఏర్పాటుచేసిన పలు సంస్కృతి కార్యక్రమాలు ప్రజలును ఎంతగానో అకటుకున్నాయి. అమ్మవారినిపురవీదిల్లో మంగళ వాయిద్యాలుతో, తప్పెడిగుళ్ళితో పురవీదిల్లో ఊరేగించి అను పోత్సవము చేపట్టారు.

**నోటీసు**

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, భీమునిపట్నం**

**O.S.No.171/2018 I.A.No.154/2019**

**బిట్వీన్**
**1. వై.వి.ఎల్.నరసింహమూర్తి** ...వాదులు
**2.వై.భానుమతి**
**మరియు**
**సి.హెచ్.భారతి** ...ప్రతివాది

**To**
**సి.హెచ్.భారతి W/o. సి.హెచ్.ఎస్.పద్మాకర్**
**డోర్ నెంబరు 9-118, నల్లక్వారీ కోలనీ, పెందుర్తి పోస్టు, పెందుర్తి-531173.**

మీ పై వాదులు పైన చూపబడిన కోర్టులో, వారి షాపు నెం.1 మరియు షాపు నెం॥ 2 ఖాళీ చేయమని, వారికి మీ వద్ద నుంచి రావలసిన అద్దె, మరియు కరెంటు ఛార్జీలు వసూలు నిమిత్తం దావా వేసిరి. కోర్టు వారు మీకు సమన్లు పంపించినారు. మీరు అచ్చట లేరని సమన్లు తిరిగి వచ్చినవి. కావున యీ ప్రకటనను నోటీసుగా భావించి పై కోర్టులో **తే: 22-04-2019 ఉదయం 10-30 గంటలకు** మీరు స్వయముగా గాని, మీ వల్ల అధారిటీ పుచ్చుకున్న వకీలు గారు కాని హాజరై మీ జవాబు దాఖలు చేసుకొనవలయును. లేని ఎడల పై దావా మీ పరోక్షములో తీర్మానము చేయబడును.

**(కోర్టు వారి అనుమతితో)**
వై.వి.ఎల్.నరసింహమూర్తి
న్యాయవాది
డో॥నెం॥ 1-211; సుసుర్ల కోలనీ,
గోపాలపట్నం పోస్టు, విశాఖపట్నం-530027
సెల్ నెం: 9247146643

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S.124/2019**

Between :
State Bank of India, RACPC-1
Visakhapatnam, Rep. by its Manager .....Plaintiff
And
Sarkar Ranjan .....Defendant

**SUMMONS**

To,
THE DEFENDANT :
Sarkar Ranjan, S/o. S.C. Sarkar, aged about 42 years,
R/at. D. No. 39-8-82/5, Sector-5, Near Skating Park,
Murali Nagar, Visakhapatnam-530007.

Take notice that the above plaintiff has filed the above suit against you before the Hon'ble IV Addl. Junior Civil Judge Court, Visakhapatnam for recovery of amount basing upon loan agreement and fthe Hon'ble Court was pleased to order issuance of notice to you by way substituted service of summons i.e., paper publication as you have intentionally avoided service of notice. You are hereby summoned to appear before the above mentioned Court on **09-04-2019 at 10:30 A.M** in person or through an Advocate in the above case or else the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)

**K.CH. RAMA KRISHNA**
**Advocate**
**Visakhapatnam, Cell : 9248731466**

# చినరాజప్పను పారద్రోలండి

## వైఎస్సార్ సీపీ అభ్యర్థి తోట వాణి



పెద్దాపురం : ప్రకృతి సంపదను దోపిడీ చేసి, వందల కోట్లు కూడగట్టుకుని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రచారాల ముసుగులో ప్రజలకు దొరకకుండా మోసం చేసిన వ్యక్తి చినరాజప్ప అని పెద్దాపురం వైఎస్ఆర్ సీపీ తరఫున పోటీ చేస్తున్న తోట వాణి అన్నారు. ఆదివారం మధ్యాహ్నం స్దానిక జి. రామారావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ శతాబ్దాల చరిత్ర కలిగిన పెద్దాపురం మునిసిపాలిటీకి, నియోజకవర్గానికి మొదటిసారిగా మహిళకు టిక్కెట్టు కేటాయించిన జగన్మోహన్ రెడ్డికి ఆమె ధన్యవాదాలు తెలిపారు

పెద్దాపురం అవినీతి, పాలన పెరిగినదని, ప్రభుత్వం ప్రకటించిన పింఛనులు అందడం లేదని, డ్వాక్రా చెక్కులు చెల్లడం లేదని, తమ పార్టీ వారికి మాత్రమే పనులు చేస్తే మిగిలిన వారిని మోహం చాటేస్తున్నారని వాణి అన్నారు. నాది పరాయి ప్రాంతమని నా తండ్రి మెట్ల సత్యనారాయణ, నా భర్త, తోట నరసింహం అని, నాది పెద్దాపురం మెట్ట ప్రాంతమని వాణి వివరించారు. నన్ను మహిళనని కూడా చూడకుండా మంత్రి అవహేళన చేయడం దురదృష్టకరమని వాణి ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి గ్రామంలో ఎంపీ నిధులతో నిర్మించి పనులకు చినరాజప్ప తన పేరు పెట్టుకుని ఎంపీని అవమానించారని, కావున ఇటువంటి వ్యక్తిని పెద్దాపురం నుంచి పారద్రోలి, పెద్దాపురం ప్రజలను కాపాడాలని వాణి కోరారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త, రాజకీయవేత్త అయిన గోలి రామారావు మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో టీడీపీ గెలుపునకు అన్ని రకాలుగా సహకరించిన నన్ను చినరాజప్ప నాకు కనీసం కలవడానికి కూడా అవకాశం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు తమ సమస్యలు చెప్పుకోవడానికి వెళితే, మాట్లాడడానికి అవకాశం ఇవ్వకుండా చైర్మన్ సూరిబాబుకు చెప్పుకోమని తిరస్కరిస్తున్నారని రామారావు అన్నారు. దీనితో చైర్మన్ సూరిబాబు ఏకఛత్రాధిపత్యం ప్రదర్శించి, పట్టణ రోడ్ల విస్తరణలో నిబంధనలను తుంగలోకి తొక్కి కావలసిన వారిని కాపాడడానికి వెడల్పు చేయవలసిన రోడ్ల పరిమితిని తగ్గించి కాంట్రాక్టులో మిగిలిన సొమ్మును స్వాహా చేశారని రామారావు పేర్కొన్నారు. కావున వైఎస్ఆర్ సీపీకి ఓటు వేసి వాణిని గెలిపించి, చినరాజప్పను పెద్దాపురం నుండి పంపాలని రామారావు కోరారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ సభ్యులు కర్రి వెంకట రమణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పోలు విజయలక్ష్మి, అబ్జర్వర్ భవానీప్రియ, కార్యదర్శి కాపగంటి కామేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు, ముప్పన వీర్రాజు, కనకాల సుబ్రహ్మణ్యం, కొత్త వీరన్న, విజ్జపు రాజశేఖర్, భద్రరావు, జాన్ మోజెస్, పి సురేష్, గోలి దొరబాబు, సుబ్రహ్మణ్యం, నెక్కంటి సాయి ప్రసాద్, రమేష్ రెడ్డి, కర్రి వెంకటరమణ, ఆవాల లక్ష్మీనారాయణ, బి. సత్తిబాబు, మండపాక దొరబాబు, తాటికొండ అచ్చిరాజు, ఇతర ప్రముఖ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి గెలుపు చారిత్రక అవసరం : అశోక్



విజయనగరం : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు చారిత్రక అవసరమని, కేసుల్లో కూరుకుపోయిన నేతకు రాష్ట్ర భవిష్యత్‌ను అప్పగించవద్దని మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు కోరారు. పట్టణంలో ఒక ప్రైవేటు హోటల్‌లో చాంబర్ ఆఫ్ కామర్స్, రోటరీ క్లబ్, రోటరీ క్లబ్ సెంట్రల్ ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అలాగే తెలుగునాడు కమ్యూనిటీ పారా మెడికల్స్ అసోసియేషన్, ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీసినర్స్ అసోసియేషన్ (రూరల్) ప్రతినిధులతో మంగళవారం ఒక ప్రైవేటు హోటల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చే విధంగా ఆశీర్వదించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే అన్నివర్గాలకు మేలు చేకూరుతుందన్నారు. తెలుగుదేశం శాంతియుతమైన క్రమశిక్షణ గల పార్టీ అని, ప్రతిపక్ష పార్టీకి అవినీతి, నేరపూరిత పార్టీ అని అన్నారు. ప్రతిపక్ష నేత జగన్‌పై 31 కేసులు ఉన్నాయని, అటువంటి నాయకుడికి అధికారం అప్పగిస్తే రాష్ట్రం అదోగతిపాలవుతుందన్నారు.

24 గంటలూ అందుబాటులో ఉంటామని వెళ్లప్పుడూ ప్రకటనలు చేసే నేత కర్ఫ్యూ సమయంలో ప్రజలకి కనిపించకుండా ఎక్కడకు పారిపోయారని ప్రశ్నించారు. ఆనేత మాటలకు, చేతలకు మధ్య చాలా వ్యత్యాసం ఉంటుందన్నారు. ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా తన కుమార్తె అదితి విజయలక్ష్మి గజపతిరాజుని ఆదరించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. విజయనగరం శాసనసభ అభ్యర్థి అదితి గజపతిరాజు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న పథకాలు కొనసాగాలంటే మరో దఫా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఏప్రిల్ 11న నిర్వహించే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి ఇద్దరు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# నియోజకవర్గ ప్రజలే నా బలం



విశాఖపట్నం : నియోజకవర్గం ప్రజలే నా బలం అని ద్రోణంరాజు అన్నారు. మంగళవారం 20వ వార్డు పరిధిలో ఆందోని నగర్, దండుబజార్ తదితర ప్రాంతాలలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ వైసీపీ అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాస రావు ఓట్లను అభ్యర్థిస్తూ ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా అభిమానులు, కార్యకర్తలు, మహిళలు ద్రోణంరాజుకు నీరాజనాలు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ధనబలం లేకపోయినప్పటికీ నియోజకవర్గ ప్రజలే నా బలం అని అన్నారు.

రెండు సార్లు ఈ నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా గెలిపించారని, వారి ఆశీస్సులు ఉన్నంతకాలం ఈ నియోజకవర్గంలో ప్రజసేవకు కట్టుబడి ఉంటానని అన్నారు. నేను శాసన సభ్యుడిగా నియోజకవర్గంలో చాలా ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించాను. మళ్లీ అవకాశం కల్పించండి మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.

కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పీతల వాసు, దక్షిణ నియోజకవర్గం వైసీపీ మహిళా ఇన్‌చార్జి నీలాపు లక్ష్మి, వైసీపీ నాయకులు ముమ్మన అప్పారావు, వురుకూటి నారాయణ, మన్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

అమలాపురం: చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎంపి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావులు తెలిపారు. అమలాపురం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో హరీష్, ఆనందరావులు విస్తృతంగా పర్యటించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే మహిళలు సాధికారత సాధించారన్నారు.

ప్రతీ ఓటరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటితో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, మల్లల పోలయ్య, దొమ్మేటి తాతాజీతో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా, వైకాపాలు ప్రజా సమస్యల్ని గాలికొదిలేశాయి

*- సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు రాఘవులు*

*- ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న రాఘవులు*

రంపచోడవరం : రాష్ట్రంలోని ప్రజా సమస్యల్ని గాలికొదిలేసి తెదేపా, వైకాపా అధికారం కోసం పాకులాడుతున్నాయని సీపీఎం కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన రంపచోడవరంలో పర్యటించారు. అంబేడ్కర్ కూడలి వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సీపీఎం తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా సున్నం రాజయ్య, జనసేన పార్టీ తరఫున అరకు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వి.గంగులయ్యను గెలిపించాలని కోరారు. సీపీఎం, సీపీఐ, జనసేన, బీఎస్పీ సంయుక్తంగా పని చేస్తున్నాయన్నారు. మన్యం సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలపై మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య పాదయాత్ర చేశారన్నారు. పేదల పక్షాన ఉద్యమం చేసిన ఘనత రాజయ్యకు దక్కుతుందన్నారు. తొలుత స్థానిక సీపీఎం కార్యాలయం నుంచి సీపీఎం, సీపీఐ, జనసేన పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాకారులతో నృత్యాలను ప్రదర్శించారు. ద్విచక్ర వాహన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారామ్, దడాల సుబ్బారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, జనసేన నాయకులు కాకి స్వామి, పాపోలు శ్రీనివాసరావు, సీపీఎం నాయకులు లోతా రాంబాబు, ఎం.సుబ్రహ్మణ్యం, సింగిరెడ్డి అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

# అదితికి అడుగడుగునా...అఖండ స్వాగతం



విజయనగరం : విజయనగరం శాసనసభ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అదితి విజయలక్ష్మి గజపతిరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా దుప్పాడ, జొన్నవలస, రాకోడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మహిళలు ఆమెకు పూలదండలు వేస్తూ నీరాజనాలిస్తూ స్వాగతించారు. ప్రతీ ఇంటివద్ద హారతిలిస్తూ విజయతిలకం దిద్దారు. ఈ సందర్భంగా అదితి గజపతిరాజు మాట్లాడుతూ ప్రచారంలో తనను ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనను గెలిపిస్తే ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు పనిచేస్తు న్నారన్నారు. గ్రామాల్లో టిడిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. వైసిపి నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డా.శోభాస్వాతిరాణి, ఎంపిపి కెంగువ ధనలక్ష్మి, జడ్పీటీసీ తుంపల్లి రమణ, పార్టీ నాయకులు ఐవిపి రాజు, బొద్దల నర్సింగరావు, కెంగువ శ్రీను, వేచలపు శ్రీనివాసరావు, నేవీ రాజు, గంటా పోలినాయుడు, సైలాడ అరుణ, కొసర భూలక్ష్మి, కొసర సాయి, కౌన్సిలర్లు చెన్నా రూపవాణి, బొబ్బాది త్రినాధ్, కర్రోతు వెంకట నర్సింగరావు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 9వ తేదీ విధుల నిర్వహణ అప్పగింత : నిక్ అధికారులు

విజయనగరం వచ్చేనెల 9వ తేదీ రాత్రి ఎన్నికల విధుల నిర్వహణ ,కేంద్రల కేటాయింపు పత్రాలను అందిస్తామని నిక్ అధికారులు తెలిపారు. జయనగరం పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికలకు సంంధించి సెకండ్ ఫేజ్ రేండమైజేషన్ కార్యక్రమం కలక్టరేట్‌లో మంగళవారం జరిగింది.

దీనిలో ఎన్నికల సాధారణ పరిశీలకులు అరవింద్ కుమార్ వర్మ,జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్, జె.సి.-2 సీతారామారావు, నిక్ అధికారులు నరేంద్ర బాలు పాల్గొన్నారు.

పలు అంశాలను పవర్‌ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండి



విజయనగరం : తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి ఆదరించాలని విజయనగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అదితి గజపతిరాజు విజ్ఞప్తి చేశారు. స్థానిక గాజులరేగ ప్రాంతానికి చెందిన 100 కుటుంబాలు వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలో పత్తిగుళ్ల సురేష్ ఆధ్వర్యంలో చేరారు. అలాగే 8వ వార్డు పల్లివీధికి చెందిన 50 కుటుంబాలవారు వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి అదితి గజపతిరాజు పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో అదితి గజపతిరాజు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీల నుండి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తన తండ్రి అశోక్ గజపతిరాజును గెలిపించాలని కోరారు.

ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఐవిపి రాజు, డా.వి.ఎస్.ప్రసాద్, ఎస్.ఎన్.ఎం. రాజు, బొద్దల నర్సింగరావు, సైలాడ త్రినాధ్, ఎస్‌కెఎం భాషా, కర్రోతు నర్సింగరావు, మన్యాల కృష్ణ, ఆల్తి బంగారుబాబు, నడిపల్లి రవికుమార్, పత్తిగుళ్ల సూర్యకుమారి, గార సత్యనారాయణ, పలువురు కౌన్సిలర్లు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

# నీతికి అండగా నేనుంటా : లోక్‌సత్తా బాబ్జీ



విజయనగరం : నగరంలోమంచినీటి సమస్యతో ప్రజలు ఇక్కట్లు పడుతుంటే ప్రతిపక్ష, అధికార పార్టీలు చోద్యం చూస్తున్నాయని ప్రజాసమస్యల పరిస్కారమే ఎజండాగా లోక్‌సత్తా పనిచేస్తుందని విజయనగరం అసంబ్లీ లోక్‌సత్తా అభ్యర్థి భీవెట్టి శెట్టి బాబ్జీ అన్నారు. స్థానిక రామకృష్ణీ గర్‌లో మంగళవారం తన ప్రచార పర్యటనల్లో ఆయన ప్రసంగించారు. మంచి రాజకీయాలు రాకుంటే రానున్న రోజుఓల్ల ప్రమాదాల్లో నెట్టబడతామని అస్థవ్యస్థ పాలన నుంచి బయలపడాలంటే లోక్‌సత్తా పార్టీ తో నీతిగల రాజకీయాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారర. ప్రజల అండతో పాలనలోమార్పులు తెస్తామన్నారు. ఈ పర్యటనలో కాలనీ వాసులు కూడాజగదాంబ, రమేష్, శ్రీను,రాజుప్రసాద్, శివ తతదితరులు పాల్గొన్నారు.

# శ్రీక్షేత్రమ్‌లో ఉగాది పురస్కారాలకు ఆహ్వానం

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వికారి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించు కొని గీతాంజలి, నృత్యంజలి పేరిట పురస్కారాల ప్రదానం జరుగనుందని, ఈ నేపథ్యంలో మార్చి 30వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు దేవాలయం ఆవరణలో శాస్త్రీయ, లలిత, జానపద గీతాల పోటీలుంటాయని, వయస్సుతో నిమిత్తంలేకుండా బాల బాలికలు, స్త్రీలు, పురుషులు పాల్గొనవచ్చునని, 31వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు నృత్యపోటీలు ఉంటాయని, ఏ నృత్యరీతినైనా ఎంపిక చేసుకోవచ్చునని, సోలో మరియు గ్రూప్ డాన్స్‌లకు అవకాశం ఉందని, పూర్తి వివరాలకు 7569600652 నంబర్‌ను సంప్రదించాలని, పోటీలలో విజేతలు ఏప్రిల్ 6వతేదీ ఉగాది నాడు సాయంత్రం 5 గంటలకు జరిగే వేడుకలలో వారి కళను ప్రదర్శిస్తారని, పురస్కార ప్రదానం ఉంటుందని, పోటీలలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ప్రశంసాపత్రాలు ప్రదానం గావించబడతాయని దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

### పరీక్ష కేంద్రాల పరిసరాల్లో

# మైకుల వినియోగం నిషిద్ధం

*- కలెక్టర్ కార్తికేయ మిశ్రా*

కాకినాడ : పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకూ, ఏప్రిల్ 3న ఎన్నికల ప్రచారానికి సంబంధించిన మైకుల వినియోగం నిషేధించినట్లు కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. ఈ ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఎలాంటి మైకులు వినియోగించకూడదన్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు జారీ చేశారన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో పోటీ చేయనున్న రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రచారం నిమిత్తం వినియోగించే మైకులకు ఆయా నియోజకవర్గాల్లోనే సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు జారీ చేస్తారన్నారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలిచ్చినట్లు వివరించారు.

## పోలీసులకు హ్యాట్స్, చలువ కళ్ళద్దాలు పంపిణీ

*జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్*

విజయనగరం : పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుళ్ళుకు జిల్లా ఎస్పీఎ.ఆర్. దామోదర్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం హ్యాట్స్, చలువ కళ్ళద్దాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ వేసవిలో ఎండ వేడిని తట్టుకొంటూ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ విధులు నిర్వహించుట చాలా కష్టతరంగా ఉన్నందున, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని విజయనగరం పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న 100 మంది ట్రాఫిక్ కానిస్టేబుళ్ళు, హెూంగార్డులకు ఎండ వేడిమిని తట్టుకొనేందుకు, ఉపశమనం పొందేందుకుగాను ప్రత్యేకంగా రూపొందించిన కాటన్ హ్యాట్స్‌ను, చలువ కళ్ళద్దాలును అందించామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తెలిపారు.

అంతేకాకుండా, వేసవి కాలంలో ఎండ వేడిలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, హెూంగార్డులకు కూలింగు వాటర్ బాటిల్స్‌ను మరియు మజ్జిగ పేకెట్లున్లు ప్రతీ దినం అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ట్రాఫిక్ డిఎస్పీ ఎం.శ్రీనివాసరావుకు సూచించారు. అయితే ఇప్పటికే కొంత మంది దాతల సహకారంతో కూలింగు వాటర్ బాటిల్స్‌ను, మజ్జిగ పేకెట్లును అందిస్తున్నట్లు, వేసవి కాలం అంతా ఈ విధంగా కూలింగు బాటిల్స్‌ను, మజ్జిగ పేకెట్లును ట్రాఫిక్ పోలీసులకు అందిస్తామని ట్రాఫిక్ డిఎస్పీ జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.నర్సింహారావు, ట్రాఫిక్‌డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ట్రాఫిక్ పోలీసులు, హెూంగార్డులు పాల్గొన్నారు.

## సంగీత నీరాజనంతో...ఆనందగజపతి మూడవ వర్ధంతి

విజయనగరం : పట్టణంలో గ్రజపతుల శ్మశాన వేటికలో మంగళవారం పూసపాటి ఆనందగజపతిరాజుమడవ వర్ధంతిని వారి సతీమణి , అశోక్‌గజపతిరాజు కుటుంబీకులు, మాన్సాస్ విద్యాసంస్థలు, అద్యాపకులు కళాశాల సంచాలకులు విద్యార్థినీ, విద్యార్థులు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. సంగీత కళాశాల అద్యాపకులు బి.హేమలత పర్యవేక్షణలో సంగీత నీరాజనం సమర్పించారు.

దీనిలో వాయులీన వాయిద్య కళాకారుడు ఎం.వి.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రచారంలో భాగంగా ఇచ్ఛాపురం మండలము పలు గ్రామ పంచాయతీల్లో ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కేంద్ర మంత్రి డా. కిల్లి.కృపారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా సాయిరాజ్, అనంతరం పలువురు టీడీపీ నేతలను వైఎస్సార్సీపీ పార్టీ లోకి ఆహ్వానించారు.
నర్తు రామారావు, డా.కిల్లి రామ్మోహరావు,నరేంద్ర,పిలక. సంతోష్ రెడ్డి పలువురు నేతలు పాల్గొన్నారు.



జివిఎంసి రెండో వార్డ్ అరిలోవ బాలాజీ నగర్ లో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి మన ఎం వి వి సత్యనారాయణ గారి పాదయాత్ర జోష్‌గా సాగింది . ఈ కార్యక్రమం లో భాగంగా తూర్పు అసెంబ్లీ అభ్యర్ధి అక్క.రమాని విజయనిర్మల ఎం వి వి గారితో అడుగు కలిపి పార్టీ శ్రేణుల్లో నూతన ఆనందాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొండ, గట్టు అన్న తేడాలేకుండా స్థానికులతో మమేకమై పార్టీ అధినేత జగన్ మోహనరెడ్డి నవరత్నాలను ప్రజల్లో కి తీసుకెళ్ళారు. ఆ ప్రాంతాల్లో ఉన్నఅన్ని చేతి పని వృత్తుల వారితో కలిసి జగన్ గారు సి ఎం అయితే వారికి చేకూరే లబ్ధి ని వివరించారు. ఈ యాత్రలో భాగంగా తమ మద్దతు వై ఎస్ ఆర్ సి పీ కే నంటూ పలువురు స్థానికులు ముక్త కంఠం తో స్పష్టం చేసారు. ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు శ్రీనివాస్ తో పాటు పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలుగు దేశం పార్టీ ని ఆదరించండి

### తెలుగు దేశం పార్టీ ని అదికార ప్రతినిథి సనపల పాండురంగరావు



కంచరపాలెం : తెలుగు దేశం పార్టీ ని ప్రజలు ఆదరించాలని కోరుతూ తెలుగు దేశం పార్టీ అదికార ప్రతినిథి సనపల పాండురంగరావు జీవీఎంసీ 38 , 39 వ వార్డు పరిది మాధవధార, తేనెట్టి నగర్, మురళీ నగర్ పరిశర ప్రాంతల్లో మంగళవారం ఉదయం ఇంటింటికి బొట్టు కార్యక్రమం నిర్వహించారు . ఈమేరకు టీడీపీ ఎంపి అభ్యర్థి భరత్ , ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు .ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ గత కేంద్ర ప్రభుత్వం తెలుగురాష్ట్రాలను రెండు గా చీల్చడం వలన ఆంధ్ర రాష్ట్రానికి తీరని లోటు చేకూరిందని రాష్ట్రం లోటు బడ్జెట్ వున్న పరిస్థితుల్లో చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన్న తరువాత ఆంధ్ర రాష్ట్రం ముఖచిత్రం మారిందన్నారు . ముఖ్యంగా విశాఖ నగరంలో ఎన్నో పరిశ్రమలు వచ్చాయన్నారు . అదేవిదంగా మహిళలు స్వయం ఉపాధి సాదించుకునేవిధంగా వారికీ కుట్టు మిషన్లు అందించి డ్వాక్ర గ్రూపులని మెరుగుపరుస్తూ తక్కువ వడ్డీకే బ్యాంకుల ద్వార రుణాలు అందించడం జరిగిందన్నారు . ప్రస్తుతం అబివృద్ధి దశలో ఉన్న రాష్ట్రానికి సమర్థవంతమైన నాయకత్వం అందించే సత్త ఒక్క టీడీపీ కే వుందన్నారు . టీడీపీ గెలుపుకి కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఈసందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో తెలుగుయువత కార్యదర్శి మూలా రాము, టీడీపీ వార్డు నాయకులు అమృత , సుజాత , ఎస్ .వరలక్ష్మి, అనిత ,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గున్నారు .

## తూర్పుకాపులకు న్యాయం చేసే పార్టీకే తమ మద్దతు

గొలుగొండ : ఏ రాజకీయ పార్టీ అయితే మ్యానిఫెస్టోలో తూర్పు కాపులకు న్యాయం చేసి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అమలు చేయగలరో వారికే మద్దతు ఇస్తామని విశాఖజిల్లా తూర్పు కాపు కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంవి.రమణయ్య అనాన్నరు. మంగళవారం గొలుగొండలో మండల తూర్పు కాపు కుల సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ విశాఖజిల్లాలో తూర్పు కాపు కులసంక్షేమ సంఘంవారు నేటి వరకు ఏ రాజకీయ పార్టీకి మద్దతు ప్రకటించలేదన్నారు. విశాఖజిల్లాలో కాపులు అనబడే వారిలో 99శాతం తూర్పుకాపులకు ప్రతీ మండల కేంద్రంలో రెండు ఎకరాల భూమిలో తూర్పు కాపుల కళ్యాణ మండపం మంజూరు చేసి నిర్మించాలన్నారు.



2 వ వార్డ్ అంబేద్కర్ జంక్షన్ వద్ద రోడ్ షో లో నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి గారిని సీఎం చేయాలని ప్రతి ఒక్కరు సైనికులు వలె పనిచేసి తూర్పు నియోజకవర్గ వైసీపీ mla అభ్యర్థి శ్రీ అక్కరమాని విజయ నిర్మల గారిని , ఎంపీ అబ్యర్ధి mvv సత్యనారాయణ గెలిపించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ విభాగాల వార్డ్ అధ్యక్షులు, స్టేట్, సిటీ, పార్లమెంట్, మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ప్రచారంలో జనసేన జోరు



గాజువాక : సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్న మవుతున్నవేళ గాజువాక నియోజక వర్గంలో జనసేన పార్టీ ప్రచారంలో స్పీడును పెంచింది.అందులో భాగంగా మంగళవారం 63వ వార్డు పరిధి ఇందిరాకాలని పరిసర ప్రాంతాలలో జనేసన పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహిం చారు. మాజీ కౌన్సిలర్ లంకా. లత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర చిరంజీవి యువత అధ్యక్షులు పోలరౌతు.వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రచారన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ వచ్చే నెల 11 వ తేదిన జరునున్న ఎన్నికలలో గాజువాక అసెంబ్లీ నియోజక వర్గం నుండి జనసేన పార్టీ వ్యవస్థాపకులు కొణిదెల.పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్నరని అలాగే పార్లమెంటరీ నియోజకవర్గం అభ్యర్థిగా మాజి సిబిఐ జెడి వి.వి.లక్ష్మీనారాయణ పోటి చేస్తున్నారని అన్నారు.అవినీతి నాయకు లకు అభివృద్ధికి కాంక్షించే నేతలకు మధ్య జరుగుతున్న ఈ ఎన్నికలలో ప్రజలంతా తమ విలువైన ఓటును గాజుగ్లాసు గుర్తుపై వేసి జనసేన పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించి పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి ఐతేనే రాష్ట్రం అభివృద్ధిలో ముందుకి సాగుతుందని ఆయన ద్వారానే కుల,మత,జాతి విభేదాలు లేకుండ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు



గాజువాక : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుసరిస్తున్న తీరుకు నిరసనగా మూకుమ్మడిగా రాజీనామా చేసినట్లు ఇంట క్ నాయకులు మంత్రి.రాజశేఖర్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం పెదగంట్యాడ,నడుపూరులోని ఆయన నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోసి పార్టీకి అనేక సేవలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ తరపున బరిలోకి దిగిన వారిని గెలిపించడంలో కీలక పాత్రను పోషించామని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పార్టీకి గడ్డుకాలం వచ్చిన సమయంలోనూ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ నిస్వార్థంగా పార్టీ కోసం శ్రమించినప్పటికీ ఎన్నడూ పదవులకోసం ఆరాటపడలేదని,అలాంటి తనకు అధిష్ఠానం ఈ ఎన్నికలలో విశాఖ ఎంపిగా అవకాశం కలిపిస్తానని చెప్పి ఆశపెట్టి చివరికి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో పార్టీజెండా కనుమరుగైన సమయంలోనూ పార్టీ మనుగడ కోల్పోకుండా పార్టీని అంటిపెట్టుకొని ఉంటూ కాపాడుకున్నామన్న ఆయన పెట్టుబడి వర్గాలు, కాంట్రాక్టర్లు,వ్యాపారస్తులుకు పెద్ద పీట వేస్తూ చిత్తశుద్ధి,అంకితభావంతో పనిచేసిన నాయకు లను, కార్యకర్తలను పార్టీ విస్మరించడం అన్యాయమని అన్నారు.పార్టీలో కొందరు స్వార్థపరులు తమ స్వలాభంకోసం పార్టీ ప్రతిష్టతను దిగజారుస్తున్నారని రాజ్యసభ సభ్యులు టి.సుబ్బిరామిరెడ్డి వల్లే తనకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు.తనకు ఎంపి సీటు కేటాయిస్తానని అధిష్టానం చెప్పినప్పటికీ చివరినిమిషంలో సీటును మరొకరికి కేటాయించారని అవేదన వ్యక్తం చేశారు.జరిగిన అన్యాయంపై ఇప్పటివరకు పార్టీ అధిష్ఠానం స్పందించకపోవడంతో పిసిసి,ఎఐసిసి సహా వివిధ వార్డుల అధ్యక్ష,కార్యదర్శులుగా పదవులలో ఉన్న 33 మంది మూకుమ్మడిగా ఆయా పదవులకు రాజీనామా చేస్తున్నారని,తాను మాత్రం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో పలువురు ఇంటక్,కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



విశాఖ తూర్పు నియోజకవర్గం లో టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ ప్రచారానికి ఉత్సాహంగా సాగింది. స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తో కలసి ఆరిలోవా లో ప్రచారం చేశారు. భరత్ ప్రచార సభలకు మహిళలు, స్థానికుల నుంచి విశేష స్పందన వస్తోంది. భూగర్భ జలాల నిర్మాణం, భూగర్భ మురుగు నీటి వ్యవస్థ వంటి హామీలతో ప్రజల్ని ఉత్సాహ పరిచారు.

## దొరబాబు కి జన నీరాజనం

### సీనియర్ టిడిపి నాయకుడు మామిడి వైసీపీ గూటికి



యు: కొత్తపల్లి:మండలంలో వైఎస్సార్సీపీ కి రోజు రోజుకు ప్రజల్లో ఆదరణ ఎక్కువగా కావడం తో ప్రజలు టిడిపి నీ వదిలి వైఎస్సార్సీపీ కి ఎక్కువ మక్కువ చూపడం నియోజక వర్గం లో వైఎస్సార్సీపీ బలపడే అవకాశం ఎక్కువగా కనిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే ఇంతకుముందు ఉన్న సీనియర్ తెలుగుదేశం నాయకులు పార్టీ ఉత్సాహాన్ని చూసి వైయస్సార్ వైపు ఎక్కువ మొగ్గు చూపిస్తున్నారు రానున్న ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ విజయ కేతనం ఎగర వేస్తుందని నాయకులందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్న పరిస్థితి ఇదిలా ఉండగా టిడిపిలో ఉన్న సీనియర్ ర్ నాయకులకు సరైన గుర్తింపు లేక పార్టీమారడం విశేషంగా చెప్పవచ్చు. దీనిలో భాగంగా వైయస్సార్ పార్టీ నీ ఎమ్మెల్యే అభ్యర్థి పెండెం దొరబాబు నిర్వహించిన రోడ్ షో లో భాగంగా పొన్నవరం గ్రామంలో లో ప్రముఖ టిడిపి సీనియర్ నాయకులు దొరబాబు సమక్షంలో లో పార్టీ కండువా కప్పుకున్నారు అనంతరం ఎండపల్లి జంక్షన్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రచారాన్ని ముందుకు నడిపించారు వాకతిప్ప గ్రామంలో సీనియర్ టిడిపి నాయకులు మామిడి మల్లి బాబు తో పాటు అతని వర్గం పెండెం దొరబాబు, రావు చిన్నారావు మరియు వై ఎస్ ఆర్ సి నాయకుల సమక్షంలో వైయస్సార్ ర్ తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనల్ సుదర్శన్ ,మాదిరెడ్డి దొరబాబు రావు చిన్నారావ్ ఉమ్మడి జాన్ ,బడే హలెలుట, తోమండ్ర సురేష్, మామిడి సురి బాబు, ఫలాని దొరబాబు గోపి హరిబాబు గోపి సత్తిబాబు సాన నాగు పిఠాపురంనియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన వాతావరణం మొక్కల పెంపకం తోనే సాధ్యం



యు :కొత్తపల్లి : కొత్తపల్లి మండలం ఉప్పాడగ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ , ప్రాజెక్ట్ సంస్కృతి ఏ. ఎల్ . సి ఇండియా , గ్రామీణ పర్యాటక రంగం ఆధ్వర్యంలో రహదారుల వెంబడి మొక్కలు నాటడం , మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమముకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో బీ .వెంకటరమణ మాట్లాడుతూ మొక్కలు పెంచాలంటే మహిళలే సమర్ధులని అన్నారు . ప్రతి ఒక్కరూ మొక్కలు దత్తత తీసుకుంటే మొక్కలే మిమ్మల్ని దత్తత తీసుకుంటాయని తెలియజేశారు . మనమందరం ఆరోగ్యవంతంగా జీవించాలంటే మొక్కలు నాటడం తప్పనిసరని పేర్కొన్నారు . కాలుష్య బారినుండి మనల్ని మనం రక్షించుకోవాలంటే మొక్కలే మనకు సంజీవిని అని అయితే ఇటువంటి సంజీవని లాంటి మొక్కలను నిర్దాక్షిణ్యంగా నరికి వేస్తున్నామని ఇలాగే చేస్తూ పోతే సకాలంలో వర్షాలు పడక పంటలు పండక కరువు కాటకాల సంభవిస్తాయని కాబట్టి ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం తప్పనిసరి అని అన్నారు . వాతావరణం సమతుల్యత కాపాడడంలో మొక్కలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డెవలప్మెంట్ మేనేజర్ డి . ప్రకాష్ , ఏఎస్ఐ లోవరాజు , సెక్రెటరీ ఎస్ . శ్రీనివాస్ రెడ్డి , ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏ ఎల్ సి కోఆర్డినేటర్ అభి (లాజర్) మరియు టూరిజం లో శిక్షణ పొందిన మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు .



విశాఖ దక్షిణ నియోజకవర్గం లో టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఏవీఎన్ కళాశాల పరిధిలో జరిగిన ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తో కలసి భరత్ ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరిస్తూ సాగింది. ముస్లిం మహిళలు, కుటుంబాలు శ్రీభరత్ కు సంప్రదాయ టోపీ ని బహూకరించారు. మహిళలు, చిన్నారులు శ్రీభరత్ తో సెల్ఫీ లు దిగేందుకు పోటీ పడ్డారు. స్థానికులు జై భరత్, జై వాసుపల్లి అంటూ హోరెత్తించారు.

## అభివృద్ధి చేసి తనను గెలిపించండి

నర్సీపట్నం : చేసిన అభివృద్ధి చేసి తనను గెలిపించండి అని టీడీపీ నర్సీపట్నం అభ్యర్థి, మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీలోని పీనారిపాలెం జంక్షన్ నుండి పాదయాత్ర ప్రారంభించారు. బిసి కాలనీ వికాస భవనం, కోనా అప్పలనాయుడు ఇంటి మీదుగా కాపు వీధి సెంటర్, గువరవీధి, కొత్తవీధి రామాలయం వరకు పాదయాత్ర చేశారు.

# శవరాజకీయాలు దురదృష్టకరం
# చంద్రబాబు నాయుడు మహానటుడు

## అధికారదాహం తీర్చుకోవడానికి కుటిలయత్నాలు

## మాజీ మంత్రి, వైకాపా అభ్యర్థి దాడి వీరభద్రరావు




మద్దిలపాలెం: చంద్రబాబు నాయుడు ఒక మహానటుడు అని అది ఎంతలా అంటే హరికృష్ణ మృతిని కూడా పక్కన పెట్టి స్వయంగా కె.టి.అర్.తో కలిసి పనిచేద్దాం అని శవరాజకీయాలు చెయ్యడం దురదృష్టకరమని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. నేడు మద్దిలపాలెం దరి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చెసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ కాపరం ఒకరితో చేస్తు మరొకరితో సహజీవనం చేసినట్టుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారని అందోళన వ్యక్తం చేశారు చంద్రబాబు నాయుడు నిరాశ నిస్పృహతో బాధపడుతున్నారు అని జాతీయ పత్రికలు రాబోయే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని చెబుతుంటే ఇంకా అధికార దాహం తీర్చుకోవడానికి అన్ని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని అదికార దాహం తీర్చుకోవడానికి ఇప్పుడు ఇలా అవాక్కులు చెవాక్కులు ప్రేలాపనలు చెయ్యడం సిగ్గుచేటని అందోళన వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్రములోని జాతివారు చంద్రబాబు నాయుడును అసహ్యాంచుకుంటున్నారని తెలియజేసారు. ఒక సీనియర్ రాజకీయ నాయకుడు ఇలా మాట్లాడకుండా డీప్రెషన్‌కు లోనై గాలి కబుర్లు మాట్లాడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు.

# నేడు దేవరాపల్లిలో లోకేష్ ఎన్నికల ప్రచార సభ

## జనసమీకరణకు టీడీపీ శ్రేణులు సన్నాహాలు

దేవరాపల్లి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు ,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్ ఎన్నికల ప్రచార సభ దేవరాపల్లిలో బుధవారం జరుగుతుంది .జిల్లాలోని రెండు ఎంపీ స్థానాలపై పోటీ చేస్తున్న అభ్యర్థులు, అసెంబ్లీ అభ్యర్థులు ఈ సభలో పాల్గొంటారు. వీరికి మద్దతుగా టిడిపి తరుపున ఆయన రోడ్డుషో ద్వారా ఎన్నికల ప్రచారం చేస్తారు. అనంతరం స్థానిక ఇట్లా రామారావు లేఔట్ లో మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగసభ జరుగుతుంది .లోకేష్ సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సన్నాహాలు చేస్తున్నారు .టిడిపి మాడుగుల అసెంబ్లీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అల్లు వారు కల్లాల వద్ద హెలిపాడ్ నిర్మాణ పనులను ,సభాస్థలిని పరిశీలంచి పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు. లోకేష్ రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పి నరసింహమూర్తి తెలిపారు. మద్యాహ్నం 12 గంటలు నుంచి ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తామని ఎస్ ఐ తెలిపారు. 1.45 గంటలకు లోకేష్ హాలీకాప్టర్ ద్వారా దేవరాపల్లికి చేరుకుంటారని రామానాయుడు తెలిపారు. సభానిర్వహణ పనుల్లో జడ్పీటిసీ గాలి వరలక్ష్మి, గాలి రవికుమర్ నిమగ్నమై ఉన్నారు.

## టీడీపీ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ

విజయనగరం: కురుపాం రాజకీయాల్లో కీలక మలుపు చోటుచేసుకుంది. టీడీపీ అభ్యర్థి జనార్ధన థాట్రాజు నామినేషన్ తిరస్కరణకు గురైంది. కుల ధ్రువీకరణపత్రంలో తేడా ఉండడంతో రిటర్నింగ్ అధికారి నామినేషన్ తిరస్కరించారు. ఇదిలా ఉంటే కురుపాం బరిలో థాట్రాజు తల్లి నరసింహప్రియ ఉండనున్నారు. ముందుగానే ఆమె డమ్మీ నామినేషన్ వేశారు. జనార్ధన థాట్రాజుపై బీజేపీ అభ్యర్థి నిమ్మక జయరాజ్ ఫిర్యాదు చేశారు. దీంతో టీడీపీ అభ్యర్థి నామినేషన్ తిరస్కరించారు.

# రాజశ్యామల అమ్మవారికి విశేష అభిషేకం

- ప్రతిష్ఠ జరిగి మండలం రోజులు
- ఘనంగా హెూమాలు, పరివారదేవతల పూజలు
- పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి



విశాఖపట్నం: విశాఖ శ్రీ శారదాపీఠంలో ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు అష్టబంధన మహాకుంభాభిషేకం నిర్వహించిన విషయం అందరికి తెలిసినదే. జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు నిర్మించిన రాతి దేవాలయములో శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారిని ప్రతిష్ఠించి మంగళవారానికి మండలం (41 రోజులు) పూర్తి అయిన సందర్భముగా పీఠంలో శాంతిహెూమాలు, పీఠ పరివార దేవతా హెూమాలు ముఖ్యంగా శ్రీ రాజశ్యామల హెూమం నిర్వహించారు.

ఈ సందర్భముగా శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారికి, శ్రీ చంద్రమౌళేశ్వరులకు, శ్రీ వనదుర్గా అమ్మవారికి, శ్రీ విజయ గణపతికి మరియు శ్రీ శంకరాచార్యులవారికి మంత్ర జలములతో విశేష అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరపీఠాధిపతి బాలస్వామి, పీఠం ఆస్థాన పండితుడు కృష్ణశర్మ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# 150 మంది గీతం ఎంబిఎ విద్యార్థులకు ఉద్యోగాలు




సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా ఎంబిఎ కోర్సులు అభ్యసిస్తున్న 150 మందికి పైగా ఆఖరి సంవత్సరం విద్యార్థులు ప్రాంగణ నియామకాలలో ఉద్యోగాలు సాధించారు.ప్రాంగణ నియామకాలు నిర్వహించిన సంస్థలలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్డ్స్, ఎస్‌బిఐ లైఫ్, ఐసిఐసిఐ బ్యాంక్, బంధన్ బ్యాంక్ వంటి ప్రసిద్ధ సంస్థలతో పాటు ఇన్‌వెస్‌కో, అమెజాన్, ఐటిసి, నెస్లే, వాల్‌మార్ట్, హవెల్స్, క్రాంప్టన్ గ్రీవ్స్, ఫ్లిఫ్ కార్ట్, టివిఎస్ మోటార్స్, ముత్తూట్ ఫైనాన్స్ వంటి 55 సంస్థలు ఉన్నాయి. ప్రాంగణ నియామకాలలో అత్యధిక వేతనం రూ.9 లక్షల రూపాయల నుంచి రూ. 5 లక్షల రూపాయలు వరకు విద్యార్థులకు లభించిందని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్లేస్‌మెంట్ ఛైర్‌పర్సన్ కె.వి.ఉమాదేవి తెలిపారు.ఎంబిఎ కోర్సు అభ్యసించే విద్యార్థులకు సిలబస్‌తో పాటు గురుకుల శిక్షణ, బిజినెస్ ఇంగ్లీష్ పై శిక్షణతో పాటు సమకాలీన అంశాలపై వర్క్‌షాప్‌లను, సదస్సులను నిర్వహించడం ద్వారా ప్రాంగణ నియామకాలలో సత్తా సాటడానికి ఉపయోగపడిందన్నారు.ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా అభినందించారు.

# జగనన్న నవరత్నాలపై అవగాహన
# కైలాస్‌నగర్‌లో రావాలి జగన్.. కావాలి జగన్

## అవంతి విస్తృత ప్రచారం



అక్కయ్యపాలెం: భీమిలి నియోజకవర్గ పరిధిలోని 35వ వార్డు దుర్గా కైలాస్ నగర్‌లో రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమంలో భీమిలి వైఎస్‌ఆర్ సీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్ పలువురు నాయకులను, దుర్గా కైలాస్ నగర్ కాలనీ వాసులను కలిసి జగనన్న నవరత్నాలపై అవగాన తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా కైలాస్ నగర్ గ్రామ ప్రెసిడెంట్ అప్పలరాజు, సెక్రటరీ గొంపా సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకుడు తర్రా సతీష్, సిహెచ్. గోవింద్ మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైకాపాకు సంజీవయ్య కోలని యూత్ మద్దతు



విశాఖపట్నం: ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు ఆధ్వర్యంలో 35 వార్డు సంజీవయ్య కొలనికి చెందిన సంజీవయ్య కొలని యూత్ తరుపున 50 మంది యువకులు సీతమ్మధార ఆఫీస్ కి వచ్చి స్వచ్ఛంద గా మద్దతు తెలిపారు. వారందరూ వైస్సార్ పార్టీ పై ఉన్న అభిమానంతో పార్టీ విజయానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కె కె రాజు వారిని అభినందించి ప్రతి ఒక్కరూ సైనుకుడిలా పనిచేసి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 35 వ వార్డు అధ్యక్షుడు కట్టుమురి సతీష్ తో పాటు కె శ్రీను, సిహెచ్ శ్రీను, పి శ్రీనిబాబు, జి కనక రాజు, సిహెచ్ విజయకుమార్, కె. సంతోష్, డి.బాల, కె వాసు తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్‌లో కె కె రాజు ప్రచారం

సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్ ఏరియా లో వై కా పా నాయకులు పర్యటించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పాల్గొని ఇంటింటి కి తిరిగి వై కా పా ప్రవేశ పెడుతున్న నవరత్నాలు పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ ఏరియా లో గలా హిల్ వ్యూ పార్క్ లో సీనియర్ సిటీజన్స్ ని కలసారు ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మన జగనన్నతో నే సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరుతాయని కావున ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వైస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయుడు శ్రీను,పి.మధులత నాయుడు,యన్.ఈశ్వర రావు, బి.గోవింద్,కె.సూర్య,యన్.రాజేష్, శైలేష్,శివాజీ,జగదీష్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఎండాడలో శ్రీభరత్ మాతృమూర్తి ప్రచారం



ఎండాడ: తెలుగు దేశం పార్టీ తరుపున లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి మనువడు, గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాతృమూర్తి ఎమ్,శ్రీమణి ఎండాడ పరిసర గ్రామాలలో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉన్నత విద్యావంతుడు, యువ పారిశ్రామిక వేత్తగా మన్ననలు అందుకుంటున్న తన కుమారుడు శ్రీభరత్‌ను గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. అదర్శభావాలు గల శ్రీభరత్ వంటి యువ నాయకులను దేశ అత్యున్నత చట్టసభకు పంపటం విశాఖ నగరానికి వన్నె తెస్తుందని అమె పేర్కొన్నారు. పారిశ్రామిక విద్యారంగాలపై లోతైన అవగాహన కలిగిన శ్రీభరత్ విశాఖ పార్లమెంట్ సభ్యుడుగా ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తారని అమె హమి ఇచ్చారు. కార్యక్రమంలో పెద్దఎత్తున స్థానిక తెలుగు దేశం నాయకులు, ప్రజలు పాల్గోన్నారు.

# లైమా-19లో పాల్గొనేందుకు మలేషియా చేరుకున్న ఐఎన్ కద్మత్



విశాఖపట్నం: లంగ్‌కవి ఇంటర్నేషనల్ మ్యారీటైమ్ అండ్ ఏరోస్పేస్-19 (లైమా - 19) కార్యక్రమంలో పాల్గొనేందుకు భారత నావికాదళానికి చెందిన ఐఎన్ఎస్ - కద్మత్ మలేషియాలోని లంగ్‌కవి చేరుకుంది. లైమా-19లో భాగంగా ఐఎన్ఎస్ అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ సహా పలు కార్యక్రమాల్లో పాల్గొననుంది మలేషియా ప్రధాని అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూను ప్రారంభించనున్నారు.

ఇందులో భాగంగా పలు సముద్ర విన్యాసాలను కద్మత్ ప్రదర్శించనుంది.

ఇది ఇరుదేశాలు మధ్య నావికా విన్యాసాల సంబంధాలకు మరింత బలపరచనుంది.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com